రిపోర్టర్లు కావలెను
కందనవోలు తెలుగు దినపత్రిక
నిత్యనూతనంగా వెలువడుతూ సంచలన వార్తా కథనాలతో ముందుకు దూసుకుపోతున్న ప్రముఖ కందనవోలు తెలుగు దినపత్రిక నందు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో జిల్లా కేంద్రాలలో, నియోజకవర్గ కేంద్రాలలో, మండల కేంద్రాలలో వార్తలను సేకరించుటకు మరియు ప్రకటనలను సేకరించుటకు రిపోర్టర్లు కావలెను. ఆసక్తి గల వారు క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు.
Cell: 9866584957



# కందనవోలు

వాయిస్

తెలుగు దినపత్రిక






PUBLISHED FROM కర్నూలు నంద్యాల కడప అన్నమయ్య అనంతపురం సత్యసాయి చిత్తూరు తిరుపతి నెల్లూరు గుంటూరు ఒంగోలు విజయవాడ అమరావతి విశాఖపట్నం విజయనగరం శ్రీకాకుళం తెలంగాణ హైదరాబాద్ జోగులాంబ గద్వాల

శుక్రవారం 20-06-2025 సంపుటి : 07 సంచిక : 10 పేజీలు : 8 వెల : రూ 4-00


## యోగాపై ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ క్లాసెస్: చంద్రబాబు



అమరావతి, జూన్ 19: 11వ యోగా అంతర్జాతీయ దినోత్సవాన్ని ఈనెల 21న విశాఖపట్నంలో నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. గురువారం యోగాంధ్రపై ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. యోగా జీవితంలో భాగం కావాలన్నారు. ఇది మనకు వారసత్వంగా వచ్చిన సంపద అని తెలిపారు. శస్త్ర చికిత్స కన్నా నివారణ మంచిదని.. యోగా కూడా అలాంటిదే అని అన్నారు. యోగాపై భవిష్యత్తులో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ శిక్షణ, కోర్సులు నిర్వహిస్తామని చెప్పారు. యోగా నెలను డిక్లేర్ చేయనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.యోగా కోసం 2 కోట్ల మందిని రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నామని.. కానీ 2.30 కోట్ల మంది రిజిస్టర్ అయ్యారన్నారు. 120 శాతం లక్ష్యం సాధించామని చెప్పుకొచ్చారు. 88.71 శాతం మంది ప్రజలు యోగాలో పాల్గొంటున్నారని వెల్లడించారు. విశాఖలో ప్రపంచ యోగా దినోత్సవం పెద్ద ఈవెంట్‌గా నిర్వహించబోతున్నామని.. ఇది గిన్నిస్ బుక్‌లో ఎక్కబోతుందన్నారు. బాడీ ఫిట్‌నెస్‌కు, వ్యాధులు రాకుండా నిరోధించేందుకు యోగా ఉపయోగపడుతుందన్నారు. వ్యాధులు వస్తే మెడిసిన్స్ వాడటం, శస్త్ర చికిత్సలు చేయించుకోవడం మంచిది కాదన్నారు. గత నెల రోజుల నుంచి చేపట్టిన యోగా కార్యక్రమం బాగా జరిగిందన్నారు. దాదాపు 1 కోటి 77 లక్షల మంది వచ్చి యోగాలో పాల్గొన్నారని తెలిపారు.గ్రామ, మండల స్థాయిలో పెట్టిన శిబిరాల్లో అందరూ పాల్గొన్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలి అనుకున్న యోగా కార్యక్రమాలు లక్ష్యాన్ని మించి సాధించామన్నారు. రాష్ట్రంలో 1 లక్ష 29 వేల ప్రాంతాల్లో యోగా చేస్తున్నారన్నారు. విశాఖలో 26 కిలోమీటర్ల పరిధిలో 3 లక్షల 19 వేల మంది యోగా చేసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. విశాఖలో 326 కంపార్ట్‌మెంట్లు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రివెంటివ్ హెల్త్‌కు యోగా చాలా బెస్ట్ మెడిసిన్ అని.. దీనిని అందరూ అలవర్చుకోవాలని సూచించారు.యోగా నిర్వహణకు యోగి 5 స్మార్ట్ మ్యాట్, యాప్ వచ్చిందన్నారు. మ్యాట్ టీచర్‌కు అసిస్టెంట్‌గా, విద్యార్థికి గైడ్‌లా పనిచేస్తుందని తెలిపారు. సీఎస్ఆర్ ద్వారా యోగాను జిల్లాల్లో ప్రోత్సహించేలా చర్యలు తీసుకున్నామన్నారు. 'యోగా ఫర్ వన్ ఎర్త్-వన్ హెల్త్' నినాదంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రెండు గిన్నిస్ బుక్ రికార్డుల కోసం కృషి చేస్తున్నామన్నారు. పెద్దసంఖ్యలో యోగాలో పాల్గొనడంలో రికార్డు సృష్టించబోతున్నామన్నారు.

## గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లు, రౌడీలకు విగ్రహాలు పెడతారా: సీఎం చంద్రబాబు



అమరావతి: మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సత్తెనపల్లి పర్యటన సందర్భంగా అల్లర్లు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఓ వైపు యోగా జరుగుతుంటే.. మరోవైపు వైసీపీ శ్రేణులు రప్పా రప్పా అంటున్నారని మండిపడ్డారు. చంపండి.. నరకండి.. అని ఎవరైనా అంటారా అని ప్రశ్నించారు. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లు, రౌడీలకు విగ్రహాలు పెడతారా అని నిలదీశారు సీఎం చంద్రబాబు.ఇరుకు వీధుల్లో మీటింగ్‌లు పెట్టి ప్రజలను ఇబ్బంది పెడతారా అని సీఎం చంద్రబాబు అడిగారు. హింసను ప్రోత్సహించి పోలీసులపై నిందలు మోపుతారా అని ఫైర్ అయ్యారు. ఏపీలో ఎప్పుడైనా ఇలాంటి పోకడలు చూశారా అని ప్రశ్నించారు. నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. తాము ఎవరినీ టార్గెట్ చేయడం లేదు.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. రౌడీయిజం చేసేవారిని, చట్టాన్ని ఉల్లంఘించేవారిని వదిలేయాలా అని నిలదీశారు. ఒక్కసారి ఉన్మాదులుగా మారితే వారిని మార్చగలమా అన్నారు. భవిష్యత్‌ను తీర్చిదిద్దే నాయకుల గురించి ప్రజలు ఆలోచించాలని కోరారు సీఎం చంద్రబాబు.'కొందరికి క్రైమ్ కూడా అలవాటు అయిపోయింది. అంతా యోగా చేస్తే పబ్లిక్ అటెన్షన్ డైవర్ట్ చేయాలని ఇలాంటివి చేస్తున్నారు. ఇప్పుడు రప్పా రప్పా అంటున్నారు. గంగమ్మ జాతరలో పొట్టేలు నరికినట్లుగా నరికేస్తాం అంటున్నారు. ఒకప్పుడు చెడ్డ లక్షణాలు ఉన్న వ్యక్తిని రాజకీయాల్లో దూరం పెట్టేవారు. ఇప్పుడు వారినే వెనకేసుకుని తిరుగుతున్నారు. మేము ఎప్పుడైనా పోలీసులు వద్దంటే నిబంధనలకు విరుద్ధంగా వెళ్లామా. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్, అత్యాచారాలు చేసే వారికి విగ్రహాలు పెడుతున్నారు. ఏపీలో గంజాయి చాలా వరకు కంట్రోల్ చేశాం. గంజాయి, డ్రగ్స్ అరికట్టడానికి ఈగల్ టీం ఏర్పాటు చేశాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.'గత జగన్ ప్రభుత్వ హయాంలో ఎన్నో అరాచకాలు జరిగాయి. తాను చేసిందే చట్టం అంటే ఎలా కుదురుతుంది. మీరు మారాలి.. లేకుంటే ప్రజలు మార్చాలి. వైసీపీ నేతలు సమాజానికే పెద్ద సమస్యగా మారిపోయారు. అన్ని నేరాల్లో వాళ్లే ఉంటున్నారు.. మళ్లీ రాజకీయం చేస్తున్నారు. ప్రశాంతంగా ఉండే కుప్పంలో అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. తప్పుడు పనులతో అతలాకుతలం చేస్తామంటే సరికాదు. ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తికి ఇప్పుడు పరామర్శా. వైసీపీ హయాంలోనే నాగమల్లేశ్వరరావు చనిపోయాడు. వైసీపీ నేతల వాహనం ఢీకొని చనిపోతే పట్టించుకోరా. రౌడీయిజం చేయాలని అందరినీ ప్రోత్సహిస్తున్నారు' అని సీఎం చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు.'ఏపీ మొత్తం ఒక మంచి పని చేస్తే వైసీపీ నేతలు మాత్రం నేరాలకు పాల్పడుతున్నారు. నేరస్థుల మెంటాలిటీ అలానే ఉంటుంది. ఇష్టానుసారం వ్యవహరిస్తే చట్టం ఊరుకోదు. విచిత్రమైన మనస్తత్వం ఉన్నవాళ్లు అలా మాట్లాడుతారు. ఆయన చేసిన పనులను చూసి జనం ఆ తీర్పు ఇచ్చారు. జగన్‌కు సత్తెనపల్లి పర్యటన నిమిత్తం 3 కార్లు, 100 మంది జనానికి మాత్రమే ఏపీ పోలీసులు అనుమతి ఇచ్చారు. అంతకంటే ఎక్కువమంది ఎలా వెళ్లారు. మేం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాకు అనుమతులు ఇచ్చారా. 2029లో ఎన్నికలు ఉంటాయి.. ఇప్పుడు నీ వెంట వచ్చిన జనాన్ని చూసి మేము ఎందుకు భయపడతాం. అప్పటికీ నీ ఆటలు ఎలా సాగుతాయనేది చూస్తాం. మీ భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకుడి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. రాష్ట్ర నాయకుడిని ఎన్నుకునేటప్పుడు ఎంత జాగ్రత్తగా ఉండాలి. ప్రజలు అడిగితే మేము సమాధానం చెబుతాం. కానీ మా నేతలను వైసీపీ శ్రేణులు నిలదీస్తే తాట తీస్తాను .. ఇందులో సందేహం లేదు. నీ వాహనాలు ఢీ కొట్టి ఒకరు చనిపోతే ఎందుకు పరామర్శించవు. బెట్టింగ్ ప్రాణానికి ఉన్న విలువ నీ వాహనం ఢీకొట్టి చనిపోయిన వారి ప్రాణానికి లేదా. నన్ను, వైజాగ్, తిరుపతిలో ఆపితే నేను దౌర్జన్యం చేశానా. 40 వేల మందిని పొదిలిలో ఎందుకు పోగేశావ్. నువ్వు పొగాకు వేలం కేంద్రానికి 40 వేల మందిని ఎలా తీసుకెళ్లావు. కుప్పంలో జరిగిన సంఘటనకు నేను సిగ్గు పడుతున్నాను. శాంతి భద్రతలు ప్రభుత్వానికి చాలా ముఖ్యం. చంపడం కూడా సినిమాల్లో చూపిస్తారు... వాటిని చూసి నేను బయట చంపుతానంటే ఎలా అని' సీఎం చంద్రబాబు ప్రశ్నించారు.

## ఇంగ్లీష్ మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి : కేంద్ర మంత్రి అమిత్ షా




న్యూఢిల్లీ: దేశంలో ఇంగ్లీష్ భాష మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని కేంద్ర మంత్రి అమిత్ షా అన్నారు. దేశ ఐక్యతలో భారతీయ భాషలు ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఐఏఎస్ ఆఫీసర్ ఆశుతష్ అగ్నిహోత్రి రాసిన మై బూంద్ స్వయం.. కుద్ సాగర్ హు అన్న పుస్తకాన్ని ఇవాళ మంత్రి రిలీజ్ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ.. భారతీయ భాషల వారసత్వాన్ని కాపాడుకోవాల్సిన సందర్భంగా వచ్చిందన్నారు. మాతృ భాషలపై గర్వంతో ప్రపంచంలో ముందుకు వెళ్లాలన్నారు. ఈ దేశంలో.. త్వరలో ఇంగ్లీష్ మాట్లాడే ప్రజలు సిగ్గుపడే సందర్భం వస్తుందని, అలాంటి సమాజ ఏర్పాటు ఎంతో దూరం లేదని, పట్టుదలతో మార్పును కోరుకునేవారితో అది సాధ్యం అవుతుందని, మన దేశంలోని భాషలు.. మన సంస్కృతికి రత్నాలని నమ్ముతున్నట్లు చెప్పారు. మన భాషలు లేకుండా మనం ఈ దేశవాసులం కాబోమన్నారు. ఈ దేశాన్ని, సంస్కృతిని, చరిత్రను, మతాన్ని అర్థం చేసుకోవడానికి ఏ విదేశీ భాష సరిపోదు అని, అసమగ్రమైన విదేశీ భాషలతో సమగ్రమైన దేశభావన రాదు అని, ఇది చాలా సంక్లిష్టమైన అంశమని, కానీ భారతీయ సమాజం దీంట్లో విజయం సాధిస్తుందని ఆశిస్తున్నానని, మరోసారి మన దేశాన్ని మన స్వంత భాషల్లో ముందుకు నడిపిస్తామని అనుకుంటున్నట్లు చెప్పారు.

## జూన్ 21 వ తేదీన జిల్లా అంతటా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



### అన్ని వేదికల్లో కచ్చితంగా ఉదయం 7 గంటలకు కార్యక్రమం ప్రారంభం కావాలి
### ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదు
### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కందనవోలు కర్నూలు, జూన్ 21 వ తేదీన జిల్లా అంతటా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణపై గురువారం మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓ లు, తహసీల్దార్లు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21 తేదీన అన్ని వేదికల్లో కచ్చితంగా ఉదయం 7 గంటలకు యోగా కార్యక్రమం ప్రారంభం కావాలని అధికారులను ఆదేశించారు..ఉదయం 6.15 గంటలకు వెన్యూ లో అంతా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. యోగా చేసేందుకు మ్యాట్స్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు.. తాగునీరు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ తదితర ఏర్పాట్లు చేయాలన్నారు..ఏర్పాట్ల కోసం నిధులు విడుదల చేశామని, ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు.. ఎక్కడైనా ఏర్పాట్లు సరిగా చేయకపోతే మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపిడిఓ,తహసీల్దార్ బాధ్యత వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు..రేపు (శుక్రవారం) సాయంత్రం లోపు అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. వేదికలు, ట్రైనర్లు,ఇంచార్జి లు తదితర వివరాలను ఈ రోజు అందచేస్తామని, ఆ మేరకు వేదికల ట్రైనర్ లు, ఇంచార్జి లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి, ఆయా వేదికల్లో కార్యక్రమం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..రిజిస్ట్రేషన్ చేసుకున్న పౌరులు అందరూ ఈ కార్యక్రమం లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి మండలానికి ట్రైనర్లను రిజర్వులో ఉంచడం జరిగిందని, వారిని ఒక క్లస్టర్ పాయింట్ లో ఉంచి, ఎక్కడైనా ట్రైనర్ లు లేకపోతే వెంటనే వారిని పిలుచుకునేలా ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.. కార్యక్రమంలో పాల్గొనే పబ్లిక్ అంతా కవర్ అయ్యేలా ఫోటోలు, వీడియో లు తప్పనిసరిగా తీసి ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు..ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలన్నారు..ప్రజలకు కూడా కార్యక్రమం గురించి తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు..అనంతరం మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలతో మాట్లాడి ఏర్పాట్ల గురించి తెలుసుకున్నారు.. ఆయా మున్సిపాలిటీ లు, మండలాల్లో వేదికల ఏర్పాటు, ట్రైనర్లు, ఎంతమంది రిజిస్టర్ అయ్యారు, అన్ని ఏర్పాట్లు చేశారా అని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు..టెలి కాన్ఫరెన్స్లో మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సహకారం అందించండి

### ఏపీని స్పోర్ట్స్ హబ్ గా మార్చేందుకు చేయూత నివ్వండి
### కేంద్ర క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవీయతో లోకేష్ భేటీ



న్యూఢిల్లీ:అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించే స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సహకారం అందించాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు, కార్మిక, ఉపాధి శాఖల మంత్రి మన్సుఖ్ మాండవీయను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. న్యూఢిల్లీలో కేంద్రమంత్రి మన్సుఖ్ తో లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... అమరావతిలో రాజధాని నిర్మాణపనులు శరవేగంగా కొనసాగుతున్నాయి, స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు.క్రీడల అభివృద్ధికి ఎపి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. ప్రపంచస్థాయి శిక్షణ, సౌకర్యాలను కల్పించడం, జాతీయ, అంతర్జాతీయ వేదికలపై వివిధ క్రీడావిభాగాల్లో అథ్లెట్లకు మద్దతు నివ్వడం స్పోర్ట్స్ సిటీ ప్రధాన లక్ష్యం. ఆంధ్రప్రదేశ్ ను స్పోర్ట్స్ హబ్ గా మార్చడానికి సహకారం అందించండి. రాష్ట్రంలోని పాఠశాలలు, గ్రామ స్థాయి నుంచి క్రీడల అభివృద్ధికి చేయూత నందించండి. కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన గుంటూరు సమీపాన నాగార్జున యూనివర్సిటీలో అథ్లెటిక్స్, ఆర్చరీ, వెయిట్ లిఫ్టింగ్, కాకినాడ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్స్ లో హాకీ, షూటింగ్ లకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లను ఏర్పాటు చేయండి. ఖేలో ఇండియా పథకంలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా 39 ప్రాజెక్టులకు సంబంధించి రూ.341.57 కోట్లతో ఎపి ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలకు త్వరితగతిన ఆమోదం తెలపండి. తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) రీజనల్ సెంటర్ ను ఏర్పాటుచేయండి. ఖేలో ఇండియాలో భాగంగా అథ్లెటిక్స్, రెజ్లింగ్ స్టేట్ లెవల్ సెంటర్ ను తిరుపతిలో నెలకొల్పండి. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో జిల్లాస్థాయి ఖేలో ఇండియా సెంటర్లను ఏర్పాటుచేయండి. దేశవ్యాప్తంగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రైల్వే స్పోర్ట్స్ కన్సెషన్ పాస్ లను మంజూరు చేయండి, ఏపీ లో ఈఎస్ఐ హాస్పిటల్స్ అభివృద్ధికి సహకరించాలని లోకేష్ విజ్ఞప్తిచేశారు. కేంద్రమంత్రి మాండవీయ స్పందిస్తూ... ఏపిని స్పోర్ట్స్ హబ్ గా మార్చేందుకు పూర్తిస్థాయిలో సహకరిస్తాం, ఈఎస్ఐ హాస్పిటల్స్ సేవలను మరింత విస్తృత పరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు అందజేశారు.

కందనవోలు



# బిజెపి ఎమ్మెల్యే పార్థసారథి, టిడిపి నాయకులు గుడిసె కృష్ణమ్మలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి,:- సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్



కందనవోలు న్యూస్ కర్నూలు :- కర్నూలు జిల్లా, ఆదోని మండల పరిధిలోని డానాపురం గ్రామంలో జూన్ 16న కూటమి ప్రభుత్వ సంవత్సర పాలనకు సంబరాలు జరుపుకుంటున్న సందర్భంగా జరిగిన సభలో సర్పంచ్ చంద్రశేఖర్ ను వేదికపై (కట్ట) దళితుడు కాబట్టి రాదులే అని సంబోదిస్తూ సభ నిర్వహించిన బిజెపి ఎమ్మెల్యే పార్థసారథి, టిడిపి నాయకులు గుడిసె కృష్ణమ్మలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలనీ సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వీధుల్లో తిరుగుతూ నడి వీధిలో ఉన్న గుడిదగ్గర గుడి కట్టను దళితులు ఎక్కరాదు అన్న వివక్ష లో భాగంగా దళితుడైన సర్పంచ్ చంద్రశేఖర్ ను జనం లో ఒకడిగా బయటే నిలబెట్టడం దారుణమని ఆయన తెలిపారు. వైసిపి నుండి గెలిచిన సర్పంచ్ ఎమ్మెల్యే ఎన్నికల అనంతరం బిజెపి కండువా కప్పుకున్నాడు. అయినా సరే వేదిక క్రిందే పెట్టి అవమానించడం బిజెపి కి దళితుల పట్ల ఉండే వైఖరికి నిదర్శనం ఆయన విమర్శించాడు. ఆ సభ దగ్గర ఎమ్మెల్యే పార్థసారథి సభను ప్రారంభించి మాట్లాడే మధ్యలో గ్రామ సర్పంచ్ ను పిలవడమనేదే అవమానించడం ఆయన తెలిపారు. వేదికపైనే సర్పంచ్ కు సంబందించి ప్రస్తావన చేస్తూ. క్రిస్టియనా అని అడిగాడు. ఎస్సీ కాబట్టి వేదికపైకి రాడు అని టిడిపి పార్టీ రాష్ట్ర నాయకురాలు గుడిసె కృష్ణమ్మ గుసగుసగా చెప్పడం, దానికి ఎలాంటి రియాక్షన్ లేకుండానే ఎమ్మెల్యే మిన్నకుండం చుస్తే దళితుల పట్ల బిజెపి వైఖరి స్పష్టంగా కనబడుతుందనీ అయన విమర్శించాడు. నోటితో రమ్మని పిలిచి, చేతితో క్రిందే నిల్చో అని చూపడం ఆ వీడియో లో స్పష్టంగా కనిపిస్తోందనీ, దళితుడైన సర్పంచ్ చంద్రశేఖర్ వేదిక దగ్గరికి వచ్చినా పైకి పిలవకుండా కిందే నిలబెట్టి మాట్లాడడం అంటరానితనాన్ని అక్షరాల పాటించిన దానికి సంకేతం అన్నాడు. సంవత్సర పాలనలో ఏం సాధించారో తెలియదు కానీ, రాజ్యాంగ హక్కులను గౌరవించి, సాటి మనిషిని మనిషిగా చూడటాన్ని మాత్రం గడ్డకు తోసారనీ విమర్శించాడు. ఆదోని మండలం లో అనేక చోట్ల వివిధ రూపాల్లో కులవివక్ష కొనసాగుతోందనీ దీనిని అరికట్టాల్సిన బాధ్యత ఉన్నదని ఆయన తెలిపాడు. సమాజంలో బాధ్యటాయుతమైన ప్రజాప్రతినిధిగా ఉన్న ఎమ్మెల్యే పార్థ సారధి పై, ప్రధాన రాజకీయ పార్టీ నాయకురాలు గుడిసె కిష్టమ్మ పై సుమోటోగా ఎస్సీ ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయాలనీ గౌస్ దేశాయ్ సిపిఎం జిల్లా కార్యదర్శి డిమాండ్ చేశారు.

## గోవర్ధనగిరి ఎంపీపీ స్కూలు యధాత తంగా కొనసాగించాలి...

**ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ మాదిగ**



కందనవోలు ఎడ్యుకేషన్ కర్నూలు :మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామం ఉన్న ఎంపీపీ స్కూలు లో చదువుతున్న విద్యార్థులను యధవిధంగా కొనసాగించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ మాదిగ డిమాండ్ చేసారు గురువారం రోజు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ కి గ్రామస్తులతో కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాది పోగు నవీన్ మాదిగ మాట్లాడుతూ గోవర్ధనగిరి గ్రామం నందు ఎస్సీ కాలనీలో ఉన్నా ఎంపీపీ ఎలిమెంటరీ పాఠశాలలోని మూడు,నాలుగు,ఐదు తరగతి విద్యార్థులను ఇతర పాఠశాలలో కలిపే విధానాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు విద్యార్థి తల్లిదండ్రుల కమిటీ లేకుండా పాఠశాలన్ని విలీనం చేయడానికి తల్లిదండ్రులు మండిపడ్డారు ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు టైలర్ రాముడు, గోవర్ధనగిరి ఎస్ఎంసి చైర్మన్ మద్దిలేటి, నాయకులు చిన్నఅయ్యన్న, రంగడు తదితరులు పాల్గొన్నారు.

## విద్య రంగ అభివృద్ధికి యువ నాయకుడు నారా లోకేష్ కృషి..

**టీడీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి ప్రశంస..**

కందనవోలు న్యూస్ ఆలూరు..విద్య రంగ అభివృద్ధికి మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి అభినందనీయమని టిడిపి మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి అన్నారు దేవనకొండ మండలం నేతలమర్రి గ్రామానికి చెందిన జంగం పురుషోత్తం కుమారుడు పానికేశ్వర స్వామి కు ఎన్టీఆర్ ట్రస్ట్ లో ఉచిత,విద్య,వసతి కోసం కృషి చేసినందుకు ఆమెను మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్ ఆద్వర్యం లో విద్యార్థి తండ్రి తో పాటు టిడిపి నాయకులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం ద్వారా ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15 వేలు చొప్పున అందించామన్నారు. పాఠశాలలు తెరిచే నాటికి పుస్తకాలు సన్న బియ్యం కూడా ప్రభుత్వం అందించిందన్నారు.కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి ఉచిరప్ప ,నాయకులు మల్లికార్జునగౌడ్, రాజశేఖర్ గౌడ్, రాజగోపాల్ గౌడ్, నారాయణ రంగడు పాల్గొన్నారు



## దేవదాయ శాఖ అధికారులు కక్ష సాధింపు మానుకోవాలి సిపిఎం,



కందనవోలు నందికొట్కూరు :=నందికొట్కూర్, మండలంలోని కొణిదెల గ్రామంలో పేదలు సాగు చేసుకుంటున్న భూమిని దేవదాయ భూమి పేరుతో దేవదాయ శాఖ అధికారులు గ్రామ పెద్దలు కలిసి వినాయక భూమి అంటూ రెండు పేద కుటుంబాలను వేధింపులకు గురి చేస్తున్నారని గురువారం కొణిదెల గ్రామంలో జరప తలపెట్టిన దేవాలయం భూమి వేళమును అడ్డుకునేందుకు గ్రామానికి చేరుకోవడం జరిగింది, ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వేలమును నిలుపుతున్నట్లు తెలిపి అధికారులు వెళ్లిపోయారు, ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పి. పక్కిరి సాహెబ్, టి, గోపాలకృష్ణ,ఎమ్మార్పీఎస్ నందికొట్కూరు నియోజకవర్గం ఇన్చార్జి కోట ప్రభాకర్ మాదిగ, మాట్లాడుతూ, కొణిదెల గ్రామానికి చెందిన వినాయక దేవాలయానికి భూమి లేనప్పటికీ దేవదాయ శాఖ అధికారులు పేదలు బహిరంగ వేలంపాటలో దక్కించుకొని పేదలు సాగు చేసుకుని జీవిస్తున్న రెండు పేద కుటుంబాలపై కక్ష సాదిపుతో ఇప్పటికే మూడు పర్యాయాలు గ్రామంలో వినాయక భూమి అని వేలం వేస్తామని దండోరా వేసి వాయిదా వేయడంలో ఆంతర్యం ఏమి అని వారు ప్రశ్నించారు, గ్రామ పెద్దలతో కలిసి రెండు పేద కుటుంబాలను మనోవేధింపులకు గురి చేస్తున్న గ్రామ పెద్దలపై,దేవదాయ శాఖ అధికారులపై జిల్లా ఉన్నత అధికారులు కేసు నమోదు చేసి జై లకుపంపాలని వారు డిమాండ్ చేశారు, పేదలపై రాజకీయాలు చేయడం సరైనది కాదని నిజంగా దేవదాయ శాఖకు చెందిన భూమి అయితే దాదాపు పది సంవత్సరాలు గా వేలంపాటలు నిర్వహించకపోవడం లో అధికారులు తప్పిదం ఉందని వారు తెలిపారు, రెవిన్యూ అధికారులు, దేవదాయ శాఖ అధికారులు భూమి ఎవరిది అని తేల్చాలని అన్నారు, అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా రెండు పేద కుటుంబాలు బలి కావాల్సి వచ్చే పరిస్థితి ఉందన్నారు, స్థానిక రాజకీయాలతో ముడిపెట్టి పేద కుటుంబాలను బలి తీసుకోవద్దని వారు హెచ్చరించారు, ఇప్పటికైనా ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని ఆ కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు ,ఈ కార్యక్రమంలో సిపిఎం, ఎమ్మార్పీఎస్ నాయకులు బెస్తరాజు, ఎస్ ఉస్మాన్ బాషా, కొంగర వెంకటేశ్వర్లు, ఈశ్వరమ్మ, దూదేకుల బాబు, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ తాలూకా సీనియర్ నాయకులు పరమాల రాజు, బెస్త మల్లేశ్వరి, గోవుల లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు

కందనవోలు కర్నూలులోకకల్యాణంకోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది.ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది.ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి.లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు



చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు.శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజనగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది.నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు.కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు.శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

## నందికొట్కూరు సబ్ ట్రెజరీ ఆఫీసర్ కు సన్మానం

**- శాలువ కప్పి సన్మానించిన ఉపాధ్యాయులు**



కందనవోలు నందికొట్కూరు :=ఎమ్మిగనూరు సబ్ ట్రెజరీ ఆఫీస్ నుంచి ఇటీవల సబ్ ట్రెజరీ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం .రాజును ఉపాధ్యాయులు సన్మానించారు. గురువారం స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయంలో వడ్డేమాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సైన్సు ఉపాధ్యాయుడు అల్లీ హుస్సేన్ మరియు ల్యాబ్ అసిస్టెంట్ రమేష్, నందికొట్కూరు కోట బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు డి .ఈశ్వరయ్య లు కలిసి పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు అందరికీ అందుబాటులో ఉంటూ తమకు సహాయ సహకారాలు అందించాలని ఉపాధ్యాయులు ఆయనను కోరారు.

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చొరవతో వికలాంగులు, వృద్ధుల కోసం జిల్లాలో ప్రత్యేక శిబిరాలు

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**



కందనవోలు నంద్యాలవికలాంగులు, వృద్ధులకు అవసరమైన సహాయాలు, ఉపకరణాలు సాయపరికరాలు ఉచితంగా అందించేందుకు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చొరవతో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిబిరాలు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి చొరవతో కేంద్ర ప్రభుత్వానికి చెందిన ంఆఎఖ పథకం కింద, ఆర్టిఫిషియల్ లింబ్స్ మానుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ంఐఎఓఅూ) సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈనెల 26వ తేదీ నంద్యాల మున్సిపల్ టౌన్ హాలులో, 28వ తేదీ నందికొట్కూరు మండల పరిషత్ కార్యాలయంలో, జులై 1వ తేదీ ఆళ్లగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 4వ తేదీ ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 8వ తేదీ బనగానపల్లి మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 11వ తేదీ డోన్ మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 15వ తేదీ



పాణ్యం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ శిబిరాలు ఉదయం 11:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడతాయన్నారు. ఈ శిబిరాల నిర్వహణకు అవసరమైన సాంకేతిక నిపుణులను తక్షణమే నియమించాలని ంఐఎఓఅూ ప్రతినిధులకు సూచించామని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఆర్డీటి సేవలు కొనసాగించాలి..

**ర్యాలీ చేపడుతున్న గ్రామస్థులు..**

కందనవోలు న్యూస్..ఆలూరు మండల కేంద్రంలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్( ఆర్డీటీ ) సేవలను కేంద్రం కొనసాగించాలని కోరుతూ ఆయా గ్రామాల ప్రజలు ప్లే కార్డ్ లతో గురువారం ఆలూరు లో ప్రదర్శన నిర్వహించారు. ఆలూరు ప్రాంతం లో అనేక గ్రామాల్లో స్కూల్,గృహాలు,కమ్యూనిటీ హాల్ నిర్మించి ఎందరో పేద విద్యార్థులకు చదువులు బోధిస్తున్న ఆర్డిటీ సేవలు నిలిచిపోతే ఎస్సీ, ఎస్టీ, బీసీలే అధికంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు.



కందనవోలు



# కృపానంద వృద్ధాశ్రమంలోరాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు




కందనవోలు కర్నూలుజిల్లా ప్రధాన కార్యదర్శి 16 వార్డుల ఇన్చార్జి షేక్ రజాక్ వలి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ 55వ పుట్టినరోజు సందర్భంగా కృపానంద వృద్ధాశ్రమంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లక్ష్మీ నరసింహ యాదవ్ పాల్గొని వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ జన్మదిన శుభాకాంక్షలు ఈ తెలియజేస్తూ సంబరాలు చేసుకున్నారు లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతు రాహుల్ గాంధీ మంచి విజన్ ఉన్న నాయకుడు,యువతకు ఆదర్శం,నిరంతరం దేశప్రజాసామ్యాలపై పోరాడుతూనే ఉంటాడు,కాంగ్రెస్ పార్టీ కి ఆశకిరణం,ధృవ తార అని,రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నీ చేసెంతవరకు వై యస్ షర్మిల రెడ్డి నేత్రత్వం లో అహర్నిశలు పనిచేస్తామన్నారు. ఈ దేశంలో అన్ని సామాజిక వర్గాలకు సామాజిక న్యాయం జరగాలని పోరాడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీఅని కొనియాడారు దేశంలో పేదరికం రోజుకు రోజుకు పెరిగిపోతుందని ఆ పేదరిక నిర్మూలన జరగాలంటే దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా

**రాహుల్ గాంధీ మంచి విజన్ ఉన్న నాయకుడు**
**నిన్నటి త్యాగాలకు వారసుడు రేపటి తరానికి మార్గదర్శకులు**
**దేశ ప్రజల తరపున ప్రశ్నించే ఏకైక గొంతుక**
**వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసిన ఏఐసీసీ సభ్యులు కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డీసీసీ అధ్యక్షులు జై లక్ష్మీ నరసింహ యాదవ్**



ఉంది అని అన్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఇలాంటి వృద్ధాశ్రమాలు నడుపుతున్నటువంటి ఎంతోమంది మానవత్వంతో ట్రస్టులు నడుపుతుంటే వాటికి నిధులు రాకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని ఉదాహరణకు ఆర్డిటి ద్వారా ఎంతోమంది నిరుపేదలకు ఇల్లు లేని వారికి ఇల్లు కట్టిస్తున్నారు వైద్యం అందలేని వారికి వైద్యం అందిస్తున్నారు నిరుపేదలు చదువు లేని వారికి చదువు అందిస్తున్నారు మరి అలాంటి ఆర్డిటి సంస్థలనే నిధులు రాకుండా అడ్డుకుంటున్నారంటే ఇది చాలా బాధాకరమైన విషయం వెంటనే ప్రతి పేదవానికి ఆదుకునేటువంటి ఆర్ డి టి సంస్థకు నిధులు వచ్చే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రజాక్ వలి అసంఘటిత కార్మికుల అధ్యక్షుడు పఠాన్ అబూ ఖాన్ కల్లూరు మండల అధ్యక్షులు చెన్నయ్య ఓర్వకల్లు మండల అధ్యక్షులు పాణ్యం మండల అధ్యక్షులు నంద్యాల పార్లమెంట్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు జాకీర్ హుస్సేన్ ఓ బి సి సెల్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రమణ నాగరాజు నవీను కాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా కి సత్కరించిన నగర విద్యార్థి విభాగం అధ్యక్షుడు శివారెడ్డి వారి కమిటీ సభ్యులు



కందనవోలు కడపకడప నగరంలోని మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాషా క్యాంప్ కార్యాలయంలో,నూతనంగా నియమితులైన నూతన కడప నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు ఎస్.బి.అంజాద్ భాష కలిసి ధన్యవాదాలు తెలియజేసి సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాషా,"పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు క్షేత్రస్థాయిలో కృషి చేయాలి" అని, నూతన నగర అనుబంధ విభాగాల అధ్యక్షులకు కమిటీ సభ్యులకు అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



కందనవోలు న్యూస్ గడివేములగరేవుల మండల పరిధిలోని ఇరుపాటి గ్రామానికి చెందిన దూదేకుల రోషన్న అనే సబ్జిదారునికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 36,000 చెక్కును ఎమ్మెల్యే గౌరీ చరిత్ర రెడ్డి అందజేశారు.లబ్ధిదారుడు పెద్ద రోశన్న మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఐటీడీపీ ఉపాధ్యక్షులు బివియన్ రాజు పాల్గొన్నారు.

## యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవడంద్వారా మానోనిగ్రహాన్ని సాధించవచ్చని రాయలసీమ యూనివర్సిటీ వైఛ్ఛాన్సార్ ఆచార్య వి. వెంకట బసవరావు సూచించారు.





కందనవోలు కర్నూలు యోగాంధ్ర 2025 కార్యక్రమాల్లో భాగంగా రాయలసీమ యూనివర్సిటీలో పెట్టుకోవడం, ఆత్మను బలోపేతం చేసుకోవడం విద్యానైపుణ్యాలకోసం యోగా) అనే అంశంపై జరుగుతున్న వర్క్షాప్లో భాగంగా యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీవద్ద జరిగిన మూడవరోజు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆధునిక జీవనశైలి కారణంగా ఈనాడు చాలామందిని ఇబ్బంది పెడుతున్న రక్తపోటు (ఃఖ), షుగర్, థైరాయిడ్ మొదలైన సమస్యలను యోగాద్వారా నియంత్రించుకొనే విధానాన్ని హైదరాబాదుకు చెందిన ప్రముఖ యోగా శిక్షకులు డాక్టర్ మహాజని విశ్వనాథన్ వివరించారు. పాంచభౌతికమైన శరీరాన్ని పంచభూతాలతో సమన్వయం చేసుకుంటే మానవ మనుగడ సక్రమంగా సాగుతుందన్నారు. వాత, పిత్త, కఫ మొదలైన దోషాలను తొలగించుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఉపయోగపడే మండూకాసన, సర్వాంగాసనాలను ఆయన అభ్యాసం చేయించారు. కార్యక్రమానికి హాజరైన పతంజలి యోగా శిక్షకులు, హైదరాబాదు ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన డాక్టర్ ఎస్. ఐలయ్య సూర్యనమస్కారాలగురించి అవగాహన కల్పించి సూర్యనమస్కారాలు చేసేవిధానాన్ని అభ్యాసం చేయించారు. ఉన్నతవిద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు భౌతిక మానసిక అభివృద్ధిని సాధించడంతోపాటు ఆధ్యాత్మికావగాహనను కూడా పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ బి. విజయ్కుమార్ నాయుడు, రీసర్చ్ స్టడీస్ డైరెక్టర్ ఆచార్య సి. విశ్వనాథరెడ్డి, వర్క్షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. కవిత, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఔూ కోఆర్డినేటర్ డాక్టర్ పి. నాగరాజు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి. శివకిషోర్తోపాటు వివిధ శాఖల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# భవిష్యత్ ప్రధాని రాహుల్ గాంధీ

**ఎం సుధాకర్ బాబు**



కందనవోలు కర్నూలు భవిష్యత్ ప్రధాని రాహుల్ గాంధీ మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు అభిప్రాయపడ్డారు. ఇటీవల కేంద్రంలో ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తెరచాపలేని నావ లాంటిదని సముద్రంలో తెరచాప లేకుండా నావ ఎలా ప్రయాణిస్తుందో ఈ ప్రభుత్వం అలా కొనసాగుతుందని ఏ క్షణాన కూలుతుందో ఎవరికి తెలియదని మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు ఎద్దేవా చేశారు. గురువారం రాహుల్ గాంధీ బర్త్ డే సందర్భంగా కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుధాకర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేకహోదా, విభజన చట్టంలోని హామీలు నెరవేర్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్ రాహుల్ గాంధీ గారితోనే సాధ్యమని, 2004, 2009 రెండు పర్యాయాలు అంది వచ్చిన ప్రధాని పదవిని త్యాగం చేసిన ఘనత రాహుల్ గాంధీకి దక్కుతుందని దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా దేశ వ్యాప్తంగా ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు భారత్ జోడో యాత్ర పేరుతో పాదయాత్ర చేసిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ మాత్రమేనని సుధాకర్ బాబు అన్నారు. దేశం అంత రాహుల్ గాంధీ వైపు ఎదురు చూస్తున్న ఈ తరుణంలో ఆంధ్రప్రదేశ్ కి సున్నితమైన అంశంగా ఉన్న ప్రత్యేకహోదా, విభజనహామీల విషయంలో న్యాయం చేయగలిగింది ఒక్క రాహుల్ మాత్రమేనని తెలియజేశారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీకి గ్రాఫ్ పెరిగిందని దుర్బుద్ధితో మోడీ అమిత్ షాలు రాహుల్ గాంధీ కక్షగట్టి తప్పుడు కేసులు బనాయించి పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయించి రాహుల్ అధికారిక నివాసాన్ని ఖాళీ చేయించి నియంతలా వ్యవహరించారని వారు ఎన్ని కుట్రలు పన్నినా కర్ణాటకలో, తెలంగాణలో కాంగ్రెస్ విజయ డంకా మోగించిందని నేడు ఎన్డిఏ కూటమి మోడీ ప్రభుత్వం గాలిలో దీపంలా ఉందని అది ఎప్పుడు కూలుతుందో తెలియదని మోడీ ప్రభుత్వం కూలితే రాహుల్ గాంధీ ఇండియా కూటమి ద్వారా ప్రధాని పదవి చేపడతారని జోష్యం చెప్పారు. ముందుగా పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల సమక్షంలో సుధాకర్ బాబు కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబు రావు, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్సీ బజారన్న, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, కేకేసి సెల్ చైర్మన్ ఎజాజ్ అహ్మద్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శులు పోతుల శేఖర్, షేక్ రియాజుద్దీన్, సయ్యద్ నవీద్, ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఈ లాజరస్, ఐఎన్టియుసి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, కిషోర్, కాంగ్రెస్ నాయకులు షేక్ మాలిక్, డబ్ల్యు సత్యరాజు, జాన్ సదానందం, అబ్దుల్ హై, రంగస్వామి మద్దమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.



# రెండవ విడతలో ఐటీఐ ప్రవేశాలకు దరఖాస్తులు..

**ఆలూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ సూర్యశేఖర్ రెడ్డి..**




కందనవోలు న్యూస్..ఆలూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 2025-26 విద్యాసంవత్సరానికి మొదటి విడతలో మిగిలిపోయిన సీట్లకు రెండవ విడత లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూర్యశేఖర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. పది పాస్,ఫెయిల్ అయిన అభ్యర్థులు వచ్చే నెల జూలై 15 సాయత్రం 5 గంటల లోపు వెబ్సైట్ తి నందు దరఖాస్తు చేసుకోవలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మీ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో ఆలూరు ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాలలో జూలై 17 లోపు వెరిఫికేషన్ చేసుకోవలన్నారు. సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేసుకున్న వారు జూలై 21 ఉదయం 09.00 గం. లకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో కౌన్సిలింగ్ కు హాజరు కావలన్నారు.పూర్తి సమాచారం కోసం కార్యాలయం లో సంప్రదించలన్నారు.అభ్యర్థులకు కాల్ లెటర్స్,ఫోన్ కాల్స్ రావన్నారు..

## బియ్యం డబ్బులు ఇప్పించాలని వృద్ధురాలి. డిమాండ్



కందనవోలు కర్నూలు బియ్యం అమ్మిస్తానని పరారైన పూజారి కృష్ణస్వామి నుంచి తనకు రావాల్సిన డబ్బును ఇప్పించాలని భాదితురాలు వెంకట లక్ష్మమ్మ ఆవేదనతో కోరారు. వెంకట లక్ష్మమ్మ కర్నూలు లోని ఏక్యాంపులో ఉన్న ప్రభుత్వ గోదాములో పని చేస్తు ఉంది. గోదాము ముందు ఉన్న పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజరిగా ఉన్న కృష్ణస్వామి వెంకట లక్ష్మమ్మ కు పరిచయం అయ్యారు. ఈక్రమంలో లక్ష్మమ్మ కూతురు లక్ష్మీదేవి పండించిన 50 క్వింటాల బియ్యం అమ్మిపెడతానని చెప్పి గత సంవత్సరం డిశంబర్ నెలలో తీసుకుని ఇప్పటి వరకు డబ్బులు ఇవ్వలేదని ఆమె తెలిపారు.తనకు రెండు లక్షల రూపాయలు రావాలని ఈవిషయంలో పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. పూజారి కృష్ణ స్వామి అప్పటి నుంచి కనబడడం లేదన్నారు. తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని భాదితురాలు లక్ష్మమ్మ కన్నీరు పెట్టుకున్నారు.

## రోడ్డుప్రమాదంలో డీఐపిఆర్ సిబ్బంది బి.నాగరాజు మృతి

**కలెక్టర్ సంతాపం**



కందనవోలు నంద్యాల,×మిడుతూరు మండలం రోళ్లపాడు మలుపు వద్ద గురువారం ఉదయం 5-30 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో నంద్యాల జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయపు ఆఫీస్ సబార్డినేట్ బి. నాగరాజు హఠాన్మరణం చెందారు. ఈ ప్రమాదంపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తీవ్రగ్ర్భాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేసారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున అవసరమైన సహాయం అందించాలని డిపిఆర్ఓ, నందికొట్కూరు తాసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. డిఐపిఆర్ఓ కార్యాలయపు సిబ్బంది కూడా నాగరాజు మృతి పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తమ సంతాపాన్ని తెలిపారు.

## మున్సిపల్ ఇంజనీర్ కార్మికుల సమ్మె 44 రోజులకు చేరుకోవడం జరిగింది



కందనవోలు కర్నూలు ప్రభుత్వం ఇప్పటివరకు కూడా స్పందించకపోవడంతో ప్రజారాజ్య విభాగంలో మంచినీటి అందిస్తున్న మాకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ప్రదర్శన నిర్వహించారు ఇకనైనా ప్రభుత్వం స్పందించి మాకు న్యాయం చేయాలని కనీస వేతనం కూడా అమలు చేయకపోతే ఎలా బ్రతకాలని అలాగే తల్లికి వందనం మరియు ఇతర సంక్షేమ పథకాలను కూడా మేము కార్మికులం కాబట్టి మాకు కూడా వర్తింప చేయాలని వర్కింగ్ ప్రెసిడెంట్ జి రంగ తెలియపరిచారు అలాగే నాయకులు మనోహర్ వెంకటేశ్వర్లు యాసిన్ బేగ షేక్షావలి వలి భాష శివ లక్ష్మన్న గంగావతి లక్ష్మి ఇతర కార్మికులందరూ పాల్గొన్నారు

కందనవోలు


# యోగాతో ఇంటిల్లిపాదికీ యోగానందం..!!



## కడప నగర పాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి యోగాంధ్ర మహోత్సవాల్లో భాగంగా.. కడప స్టేట్ గెస్ట్ హౌస్ ఎదుట మీడియా మిత్రులతో “ఫ్యామిలీ యోగా” కార్యక్రమం





కందనవోలు కడప, మన దినచర్యలో యోగా ఒక భాగంగా మారితే.. ఇంటిల్లిపాదికీ యోగానందం, ఆరోగ్య భాగ్యం సొంతం అవుతుందని కడప నగర పాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి పేర్కొన్నారు. యోగాంధ్ర మహోత్సవాల్లో భాగంగా... గురువారం ఉదయం కడప స్టేట్ గెస్ట్ హౌస్ ఎదుట మీడియా మిత్రులతో కడప నగరపాలక సంస్థ, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన “ఫ్యామిలీ యోగా” కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ×× ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కడప నగరంలో ప్రత్యేకించి మీడియా మిత్రుల “ఫ్యామిలీ యోగా” కాన్సెప్ట్ తో నిర్వహించిన కార్యక్రమం మీడియా మిత్రుల్లో నూతనోత్సాహం నింపిందన్నారు. కార్యక్రమానికి ఒక్కో కుటుంబానికి చెందిన పిల్లలు, తల్లిదండ్రులు, గ్రాండ్ పేరెంట్స్ మొదలైన మూడు కెరగిరీలకు చెందిన వారు హాజరై యోగాసనాలు వేయడం.. గర్వించదగ్గ విషయం అన్నారు. అలాగే వారికి యోగాపై అవగాహన, యోగా వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విశదీకరిస్తూ.. అవగాహన కల్పించడం జరిగిందన్నారు. యోగా ఆసనాలు వేయడం ద్వారా.. క్రమశిక్షణ, మెరుగైన జీవన విధానం అలవడుతుందన్నారు. యోగా సాధనతో మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతల నుండి విముక్తి లభిస్తుందన్నారు. మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని, జిల్లా యంత్రాంగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని కోరారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమంలో జూన్ 21న విశాఖలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్న యోగా కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అంతకుముందు యోగా ట్రైనర్లు కార్యక్రమానికి హాజరైన వారితో.. ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ డీఐ పిఆర్వో పద్మజ, కెఎంసి అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర, జిల్లాకు చెందిన అన్ని మీడియా మిత్రుల కుటుంబాలు సభ్యులు, పలువురు ఉద్యోగులు, ఎన్జీవో ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖకు ఇంటర్నేషనల్ బ్రాండ్...

విశాఖపట్టణం, జూన్ 19, అంతర్జాతీయ స్థాయిలో మరోసారి విశాఖపట్నం మార్మోగ నుంది. ఈనెల 21న ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు విశాఖలో జరగనున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఐదు లక్షల మందితో యోగా దినోత్సవ వేడుకలు జరిపేందుకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసింది. ఇప్పటికే విశాఖ సిటీ పర్యాటకంగా గుర్తింపు పొందింది. వాణిజ్యపరంగా అభివృద్ధి సాధిస్తోంది. ఆసియా ఖండంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న మెగాసిటీగా గుర్తింపు సాధించింది. అందుకే సిటీ ఆఫ్ డెస్టినీ గా పేర్కొంటారు. ఇక టూరిజం అంటే విశాఖ అని అంతర్జాతీయ పర్యాటకులు భావిస్తారు. అటువంటి చోట ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు జరుపుతుండడంతో.. మరోసారి అంతర్జాతీయ స్థాయిలో విశాఖ చర్చకు దారితీస్తోంది. యోగాకు ప్రపంచ గుర్తింపు తీసుకొచ్చింది భారత్. అందుకే యోగా విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఏటా ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ ఈసారి విశాఖలో జరిగే వేడుకలకు హాజరవుతానని ముందుగానే ప్రకటించారు. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన మోడీ.. ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలకు సాగర తీరానికి వస్తానని రాష్ట్ర ప్రభుత్వానికి ఆఫర్ ఇచ్చారు. ఇది ఒక విధంగా చెప్పాలంటే విశాఖ అభివృద్ధికి అడుగులు పడినట్టే. ఇప్పటికే ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థలు విశాఖకు క్యూ కడుతున్నాయి. ఇంకోవైపు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు పెద్ద ఎత్తున ఏర్పాటు అవుతున్నాయి. ఆర్థిక రాజధానిగా విశాఖ మారుతున్న క్రమంలో ఇటువంటి అంతర్జాతీయ వేడుకలకు వేదికగా నిలవడం శుభపరిణామం. ప్రధాని విశాఖ పర్యటనక సంబంధించి షెడ్యూల్ ముందుగానే ఖరారు అయింది. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ప్రత్యేక ప్రకటన వచ్చింది. ఈనెల 20న ప్రధాని నరేంద్ర మోడీ భువనేశ్వర్ నుంచి విశాఖకు చేరుకోనున్నారు. ఆ రాత్రికి అక్కడే బస చేస్తారు. ఆ తరువాత రోజు ఉదయం 6:30 గంటలకు విశాఖ బీచ్ రోడ్ లో యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొనున్నారు. అదేరోజు మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో విశాఖ నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్తారు. ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో విశాఖకు ప్రముఖుల తాకిడి పెరిగింది. ఇప్పటికే ఏర్పాట్లను సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఆయన ఈనెల 20న విశాఖకు చేరుకుంటారు. ప్రధాని నరేంద్ర మోడీకి స్వాగతం పలకనున్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్ నేరుగా విశాఖకు చేరుకుంటారు. కేంద్ర మంత్రులతో పాటు రాష్ట్ర మంత్రులు కూడా పెద్ద ఎత్తున హాజరవుతారు. ఒకరోజు ముందుగానే విశాఖ నగరం భద్రత వలయంలోకి వెళ్తుంది. ఇప్పటికే నగరం నిఘా నీడలో ఉంది. మొత్తానికైతే విశాఖకు అంతర్జాతీయ ఖ్యాతి రావడం పై నగరవాసులతోపాటు ఉత్తరాంధ్ర ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## రాయలసీమలో కూటమి డేంజర్

అనంతపురం, జూన్ 19, రాయలసీమలో( కూటమి డేంజర్ జోన్ లో ఉందా? అక్కడ కూటమి ఎమ్మెల్యేలపై వ్యతిరేకత పెరిగిందా? వచ్చే ఎన్నికల్లో వారు గెలవడం కష్టమా? ఇటీవల ఓ సర్వేలో ఇదే అంశాలు వెల్లడయ్యాయి. క్షేత్రస్థాయిలో పరిస్థితులు చూస్తే మాత్రం వాస్తవానికి దగ్గరగా ఉన్నాయి పరిణామాలు. సహజంగానే రాయలసీమ అంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతం. 2014, 2019 ఎన్నికల్లో రాయలసీమలో స్పష్టమైన మెజారిటీ సాధించింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ 2024 ఎన్నికలకు వచ్చేసరికి సీన్ మారింది. కూటమి దాదాపు స్వీప్ చేసినంత పని చేసింది. కడప జిల్లాలో సైతం ఆ పార్టీకి ఎదురు దెబ్బ తప్పలేదు. కర్నూలు, చిత్తూరు జిల్లాలో రెండేసి స్థానాల్లో సరిపెట్టుకుంది. అయితే మునుపెన్నడూ లేనివిధంగా కూటమి కట్టడంతోనే టిడిపి ఘన విజయం సాధించింది. అయితే అదే పట్టు కొనసాగించాలని చూస్తోంది. కానీ క్షేత్రస్థాయిలో కూటమి నేతల మధ్య విభేదాలు తారాస్థాయిలో ఉన్నాయి. అవే ప్రతికూలత చూపుతున్నాయి. కడప జిల్లాల్లో కూటమి నేతల మధ్య సమన్వయం లేదు. కడప జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి దూకుడుగా ఉన్నారు. అదే స్థాయిలో ఆ నియోజకవర్గంలో విభేదాలు ఉన్నాయి. ఇక బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సొంత పార్టీ నేతలతో విభేదాలు పెంచుకుంటున్నారు. ముఖ్యంగా ఎంపీ సీఎం రమేష్ తో ఆయనకు విభేదాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. మరోవైపు స్థానికంగా ఉన్న పరిశ్రమల యాజమాన్యాలకు బెదిరిస్తున్నారు అన్న ఫిర్యాదులు కూడా ఉన్నాయి. దీంతో ఆయన తీరుతో రాయలసీమ బిజెపి నేతలు విభేదిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.

## బిజెపి ఎమ్మెల్యే పై, గుడిసె క్రిష్ణమ్మ పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

### ఎం సుధాకర్ బాబు



కందనవోలు కర్నూలు ఆదోని బిజెపి ఎమ్మెల్యే పై, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె కృష్ణమ్మపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుధాకర్ బాబు మాట్లాడుతూ ఆదోని మండలం ధనాపురం గ్రామంలో జరిగిన కూటమి ప్రభుత్వం సంవత్సర పాలన సంబరాలు జరుపుకుంటూ గుడి దగ్గర జరిగిన సభలో దళితుడైన సర్పంచ్ చంద్రశేఖర్ ను అవమానించడం బాధాకరమన్నారు. సర్పంచ్ చంద్రశేఖర్ వేదిక దగ్గరికి వచ్చిన వేదికపైకి పిలవకుండా క్రింద నిలబెట్టి మాట్లాడటం దళిత జాతికి అవమానకరమని ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు, రాజ్యాంగ హక్కులను గౌరవించి సాటి మనిషిని మనిషిగా చూడటం నేర్చుకోవాలని హితవు పలికారు. ఒకపక్క మమ్ములను ఎస్టీ జాబితాలో చేర్చాలని అడుగుతూ ఎస్సీలను అవమాన పరచడం ఎంతవరకు సమంజసం అని సుధాకర్ బాబు ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ , ఎస్పీ మంచి పరిపాలన అందిస్తున్నారని మంచి పేరు ఉందని ఆదోని ఎమ్మెల్యే పైన, గుడిసె కృష్ణమ్మ పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఈ కేసును సుమోటోగా తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని సుధాకర్ బాబు తెలియజేశారు. అనంతరం మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు మాట్లాడుతూ చంద్రశేఖర్ స్టేజి మీదకు పిలవకుండా అవమానపరిచినందుకు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పై, గుడిసే కృష్ణమ్మ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని తెలియజేశారు. అనంతరం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్ని బజారన్న మాట్లాడుతూ దళిత సర్పంచ్ చంద్రశేఖర్ ను అవమానించడం దళిత జాతికి అవమానమని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చిత్తూరు జిల్లాలో దళిత మహిళను చెట్టుకు కట్టి కొట్టడం జరిగిందని దళితులపై దాడులు ఎక్కువయ్యాయని, ఆదోని ఎమ్మెల్యే పై గుడిసె కృష్ణమ్మ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని త్వరలో జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ కలిసి వినతి పత్రం సమర్పిస్తామని తెలియజేశారు. అనంతరం కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ దళిత సర్పంచ్ చంద్రశేఖర్ స్టేజి మీదకి పిలవకుండా కిందనే నిలుచోబెట్టి ఎస్సీ అని సంబోధించి అవమానపరచడం దళిత జాతికి అవమానమని వెంటనే వారి పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్ని బజారన్న, కోడుమూరు కోఆర్డినేటర్ అనంత రత్నం మాదిగ, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, కేకేసి చైర్మన్ ఎజాస్ అహ్మద్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల కాంగ్రెస్ నాయకులు సయ్యద్ నవీద్, ఎండ్లురు లాజరస్, అబ్దుల్ హై, ఐఎన్టియుసి రేపల్లె ప్రతాప్, జాన్ సదానందం కిషోర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## తమ్ముడు పై అన్నదమ్ముల దాడి

మొగల్తూరు,మానవత్వం , రక్తసంబంధాన్ని మరిచి ఆస్తికోసం విలువలను కూడా పక్కనపెట్టి తోబుట్టిన సోదరుని నడి రోడ్డుమీద కు ఈడ్చి కర్రలతో చితకబాదారు.. పరిసర చుట్టుపక్కల వాళ్ళు అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ వారిని పక్కకు గెంటి నలుగురు అన్నదమ్ములు తమ్ముడ్ని కిందపడేసి విచక్షణ రహితంగా కొట్టారు . ఈ సంఘటన పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కాళీపట్నం గ్రామంలో చోటు చేసుకుందికాళీపట్నం గ్రామానికి చెందిన కౌరు కాలికేశ్వరరావుకు ఐదుగురు కుమారులు చిన్న కుమారుడైన కౌరు మణి బాబు కు పది సెంట్లు స్థలాన్ని ఇచ్చాడు ఐదు సెంట్లు స్థలం

ఇచ్చిన అన్నదమ్ములు మిగిలిన ఐదు సెంట్లు ఇవ్వడం లేదు ఇలా అడిగినప్పుడల్లా తమ్ముడ్ని నలుగురు కలిసి కొడుతున్నారు బుధవారం... దంపతులిద్దరూ స్థలాన్ని అడగ్గా తమ్ముడు పై నలుగురు అన్నదమ్ములు వారి పిల్లలు విరుచుకుపడ్డారు రోడ్డుమీద పడేసి కర్రలతో కొట్టారు. ఇంటికి వెళ్లి మరదల పై కూడా చేయి చేసుకున్నారు దీన్ని అడ్డుకునేందుకు వెళ్లిన స్థానికులను కూడా పక్కకు లాగేసారు తీవ్రంగా గాయపడిన కౌరు మణి బాబును స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మొగల్తూరు పోలీసులు కేసు నమోదు చేసి విచక్షణారహితంగా నడిరోడ్డు మీద కొట్టిన కౌర్ శీను, భాస్కర్, మురళి, రామకృష్ణ, రంగా, అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


## దళిత సర్పంచ్ ను అవమానించిన గుడిసె కృష్ణమ్మ,పార్థసారథిలపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



కందనవోలు నందికొట్కూరు :=ఆదోని మండలం డానాపురంలో దళిత సర్పంచును అవమానించిన ఎమ్మెల్యే పార్థసారథి, తెలుగుదేశం నాయకులు గుడిసె కృష్ణమ్మ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని రాజ్యాంగ హక్కుల ను కాలరస్తూదళితుల ను అవమానం చేయడం బాధాకరమణి తక్షణమే కేస్ నమోదు చేయాలని సీపీఐ జిల్లా నాయకులు ఎం రమేష్ బాబు ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. గురువారం వారు మాట్లాడుతూఆదోని మండలం పరిధిలోని డనాపురం గ్రామంలో 16.06.25న సోమవారం సాయంత్రం కూటమి ప్రభుత్వ సంవత్సర పాలనకు సంబరాలు జరుపుకుంటూ.. వీధుల్లో తిరుగుతూ నడి వీధిలో గుడి దగ్గర జరిగిన సభలో దళితుడైన సర్పంచ్ చంద్రశేఖర్ ను అవమానించడం బాధాకరమన్నారు. ఆ సభ దగ్గర ఎమ్మెల్యే పార్థసారథి సభను ప్రారంభించి మాట్లాడే మధ్యలో గ్రామ సర్పంచ్ ను పిలవడమనేదే అవమానించడం అన్నారు. వేదికపైనే సర్పంచ్ కుల ప్రస్తావన చేస్తూ.. ఎస్సీ కాబట్టి వేదికపైకి రాడు అని టిడిపి పార్టీ రాష్ట్ర నాయకులు గుడిసె కృష్ణమ్మ చెప్పడం, దానికి ఎలాంటి రియాక్షన్ లేకుండానే ఎమ్మెల్యే మిన్నకుండటం వివక్షను ప్రోత్సహించడం తప్ప వేరే కాదన్నారు. కావున దళితుడైన సర్పంచ్ చంద్రశేఖర్ వేదిక దగ్గరికి వచ్చినా పైకి పిలవకుండా కిందే నిలబెట్టి మాట్లాడడం అంటరానితనాన్ని అక్షరాల పాటించిన దానికి సంకేతం అన్నారు. సంవత్సర పాలనలో ఏం సాధించారో తెలియదు కానీ, రాజ్యాంగ హక్కులను గౌరవించి, సాటి మనిషిని మనిషిగా చూడటాన్ని నేర్చుకోవాలని హితువుపలికారు. ఆదోని ఎమ్మెల్యే రోజువారీగా గట్టిగా మాట్లాడే వట్టి మాటలను కట్టిపెట్టి, ఆదోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అంటరానితనాన్ని అంతమొందించాలన్నారు. ఈ కార్యక్రమం లో వెంకటరమణ, మాగబుల్, స్వాములు తదితరులు పాల్గొన్నారు

## తల్లికి వందనంలో నిబంధనాలు...తొలగింపు

నెల్లూరు, జూన్ 19, ఏపీలోతల్లికి వందనం పథకం సందడి నెలకొంది. బ్యాంకులు రద్దీగా మారుతున్నాయి. ఇంకోవైపు వస్తువుల కొనుగోలుతో మార్కెట్లు కూడా కిటకిటలాడుతున్నాయి. ఈ నెల 12న విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యింది. అదే రోజు తల్లికి వందనం నిధులను విడుదల చేసింది రాష్ట్ర ప్రభుత్వం. తల్లుల ఖాతాలలో నిధులు జమ కావడంతో రాష్ట్రవ్యాప్తంగా సందడి నెలకొంది. అయితే డబ్బులు ఖాతాలలో పడని వారు లబో దీపం అంటున్నారు. తమనెందుకు లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించారంటూ గ్రామ సచివాలయ సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు. అయితే మీరంతా నెలకు 300 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్తు వినియోగించారని చెబుతుండడంతో షాక్ కు గురవుతున్నారు. అయితే తాము అంత విద్యుత్ వాడలేదని వారు చెబుతున్నారు. అటు నుంచి అటే విద్యుత్ శాఖ కార్యాలయానికి వెళ్లి ఆరా తీస్తున్నారు. అయితే అనర్హుల జాబితాలో ప్రతి మండలం నుంచి వేలాదిగా ఉండడంతో వారు మండల కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన తల్లికి వందనం పథకానికి సంబంధించి ఖాతాలో సొమ్ము పడినవారు సంతోషంగా ఉన్నారు. పడని వారు మాత్రం కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు. ముందుగా స్థానిక సచివాలయాల్లో ఆరా తీస్తున్నారు. విద్యుత్ వినియోగం అధికం గా ఉందన్న సమాధానం రావడంతో మండల విద్యుత్ కార్యాలయాల వద్దకు వెళ్తున్నారు. తమ కరెంట్ బిల్లు తక్కువగా వచ్చినా.. ఎందుకు ఎక్కువగా చూపారంటూ నిలదీస్తున్నారు. తాము వాడిన విద్యుత్ వినియోగానికి సంబంధించి స్టేట్మెంట్ కోరుతున్నారు. అయితే అది తమ చేతిలో లేదని.. కేవలం 6 నెలలు మాత్రమే స్టేట్ మెంట్ ఇవ్వగలమని తేల్చి చెబుతున్నారు. అయితే సచివాలయ సిబ్బంది మాత్రం 12 నెలల స్టేట్మెంట్ అడుగుతున్నారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది ఈ కారణంతోనే తల్లికి వందనం పథకానికి దూరం కావడంతో.. ప్రభుత్వానికి భారీగా ఫిర్యాదులు వెళ్లాయి. ఈ క్రమంలో ప్రభుత్వం పునరాలోచనలో పడింది. సచివాలయాల్లో ఫిర్యాదుల విభాగానికి వినతులు ఇచ్చుకోవాలని సూచించింది. ఈనెల 20 వరకు ఫిర్యాదు చేసుకోవచ్చు. 21 నుంచి 28 వరకు ఫిర్యాదులు పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తారు. అప్పుడు అర్హత సాధిస్తే అర్హుల జాబితాలో పేరు చేర్చుతారు. ఈనెల 30న సచివాలయాల్లో అర్హుల జాబితాను ప్రదర్శిస్తారు. జూలై 5న లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తారు. అయితే విద్యుత్ వినియోగానికి సంబంధించి పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడం, ప్రతిపక్షాలకు ఇది ప్రచార అస్త్రంగా మారడం, గతంలో వైసిపి ఇదే నిబంధనను తెరపైకి తేగా అప్పట్లో వ్యతిరేకించడం? వంటి కారణాలతో ప్రభుత్వం ఇప్పుడు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. విద్యుత్ వినియోగానికి సంబంధించి అనర్హులను అర్హులుగా తేల్చి.. వారి ఖాతాల్లో నిధులు జమ చేసేందుకు నిర్ణయించినట్లు సమాచారం. ఈ విద్యుత్ వినియోగానికి సంబంధించి ఫిర్యాదులను పక్కన పెట్టాలని.. వారందరి ఖాతాల్లో నిధులు జమ చేస్తామని సచివాలయాలకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం దీనిపై ప్రకటన చేసే అవకాశం ఉంది.



# సంపాదకీయం

## వన్ నేషన్, వన్ ఎలక్షన్ కు రోడ్ మ్యాప్

జమిలి ఎన్నికలపై వ్యవహారం మెల్లగా ముందుకు కదులుతోంది. ఇప్పటికే పార్లమెంట్ ముందుకు బిల్లు తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం.. జాయింట్ పార్లమెంటరీ కమిటీని కూడా ఏర్పాటు చేసింది. సో ఇప్పుడు ఆ జేపీసీ సంప్రదింపుల్లో బిజీబిజీగా ఉంది.. ఎటు చేసి వన్ నేషన్, వన్ ఎలక్షన్ కు రోడ్ మ్యాప్ క్లియర్ చేస్తున్నట్లుగానే పరిస్థితులు చూస్తే అర్థమవుతోంది. అంతా కుదిరితే 2034 నుంచి సింగిల్ పోల్ ను వర్కవుట్ చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై పెరిగిన స్పీడ్. భారత్ లో జమిలి ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఒకే దేశం ఒకే ఎలక్షన్.. విషయంపై మోడీ ప్రభుత్వం చాలా సీరియస్ గానే వర్కవుట్ చేస్తోంది. మాటిమాటికీ ఎన్నికలు రావడం, ఏదో ఒక రాష్ట్రంలో, ఏదో ఒక ప్రాంతంలో పోలింగ్ తో ఎలక్షన్ కోడ్ లు, అభివృద్ధి ఆగడం ఇవన్నీ సమస్యలను పెంచుతోంది. ఇదంతా కాదు.. ఒకేసారి ఎలక్షన్ జరిపేస్తే.. ఇక ఐదేళ్ల దాకా ఆ జోలికి వెళ్లే పరిస్థితి ఉండదు. పాలన సాఫీగా చేసుకోవచ్చు అన్న ఆలోచనతో కేంద్రం ఉంది. ఇప్పటికే జమిలి బిల్లును గతేడాది డిసెంబర్ లో లోక్ సభ ముందుకు తీసుకొచ్చింది. మరింత సంప్రదింపుల కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఈ జేపీసీకి పీపీ చౌదరి చీఫ్ గా ఉన్నారు. ఇటీవలే ఆయన కొన్ని విషయాలు షేర్ చేయడంతో జమిలి టైం దగ్గరపడిందన్న విషయాలు బయటికొచ్చాయి. దీంతో పొలిటికల్ సర్కిల్స్ లో ఉత్కంఠ పెరుగుతోంది. ఎప్పుడూ ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు. స్వాతంత్ర్యం వచ్చాక అటు లోక్ సభకు, ఇటు రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే ప్రభుత్వాలు కూలిపోవడం, రద్దవడం వంటి చర్యలతో మొత్తం ప్రాసెస్ మారిపోయింది. ఏదో ఒక ఏడాది.. ఏదో ఒక రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు చాలా కామన్ అయ్యాయి. దీంతో ఎప్పుడు చూసినా భారత్ లో ఎన్నికల వాతావరణమే కనిపిస్తోంది. ఇది టిపికల్ గా మారిపోయిందన్న వాదనలు పెరిగాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి జమిలి ఎన్నికలను తెరపైకి తీసుకొచ్చింది. మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసింది. ఆ కమిటి అన్ని రాష్ట్రాల్లో పర్యటించి రాష్ట్రపతికి రిపోర్ట్ కూడా సమర్పించింది. కాబట్టి ఇదంతా ముగిసిన చరిత్ర. మరి వాట్ నెక్స్? 2034లో జమిలికి ముహూర్తమన్న జేపీసీ ఛైర్మన్. 2034లో జమిలి ఎన్నికలకు దాదాపుగా ముహూర్తం ఖరారైనట్లే అని జేపీసీ ఛైర్మన్ పీపీ చౌదరి అంటున్నారు. ఈలోపు పరిష్కరించాల్సిన సమస్యలు, రాజ్యాంగ సవరణలు, రాష్ట్రపతి నోటిఫై చేయడం, రాజకీయ నిర్ణయాలు, లాజిస్టికల్ ఇష్యూస్ ఇవన్నీ ఉన్నాయి. మరోవైపు రాష్ట్రాల్లో సంప్రదింపులు కూడా జరగాల్సి ఉంది. ఇప్పటికే కోవింద్ కమిటీ సంప్రదింపులు చేసి రిపోర్ట్ ఇచ్చినా.. జేపీసీ ఆధ్వర్యంలో మరోసారి సంప్రదింపులు జరుగుతున్నాయి. నిజానికి 2034కి ముందు జమిలి ప్రణాళిక అమలు చేయాలనుకున్నారు. అయితే చాలా సవాళ్లు దాటాల్సి ఉండడంతో 2034కి షిఫ్ట్ అయింది. ఆర్టికల్ 82ం ని కలపాలన్న ప్రతిపాదన. పైగా ఈ జమిలి బిల్లు ఇంకా మార్పులు చేర్పుల దశలో ఉంది. అంతే కాదు.. ఈబిల్లులో పేర్కొన్న విషయం ప్రకారం చూస్తే రాజ్యాంగంలో ఆర్టికల్ 82ం ని కలపాలన్న ప్రతిపాదన ఉంది. కొత్తగా ఎన్నికైన లోకసభ తొలి సమావేశం సందర్భంగా రాష్ట్రపతి అపాయింటెడ్ డేట్ ప్రకటించడానికి ఈ ఆర్టికల్ అనుమతిస్తుంది. కానీ ప్రస్తుత లోకసభ మొదటి సమావేశం 2024లో ప్రారంభమవడంతో 2029లోనే చేయవచ్చు. రాష్ట్రపతి అపాయింటెడ్ డేట్ ప్రకటించడం కీలకం. అపాయింటెడ్ డేట్ రాష్ట్రపతి నోటిఫికేషన్ చేసిన తర్వాత, ఆ తర్వాత ఎన్నికైన రాష్ట్ర శాసనసభల పదవీకాలం 2029లో ప్రారంభమయ్యే లోకసభ ఐదేళ్ల పదవీకాలానికి తగ్గట్లుగా మారుస్తారు. దీనర్థం ఏంటంటే.. అపాయింటెడ్ తేదీ తర్వాత ఎన్నికైన ఏ రాష్ట్ర అసెంబ్లీ అయినా దాని పదవీకాలం 2031 లేదా 2033లో ప్రారంభమైనా 2034 నాటికి ముగియాల్సిందే. సో ఈ మొత్తం ఎపిసోడ్ లో రాష్ట్రపతికి తదుపరి నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం 2029 లోకసభ ఎన్నికల తర్వాతే వస్తుంది. అప్పటికి బిల్లు ఆమోదం పొందితే నెక్స్ లోకసభ 2034 వరకు కొనసాగుతుంది. 50 శాతం రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం అవసరం. అప్పుడే జమిలికి ఛాన్స్ ఉంది. అయితే ఈ వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు చట్టంగా మారాలంటే పార్లమెంట్ ఉభయ సభలు మూడింట రెండు వంతుల మెజారిటీతో ఆమోదించాలి. అంతటితో మ్యాటర్ ఆగదు. చట్టం అయిన తర్వాత కనీసం 50 శాతం రాష్ట్రాల అసెంబ్లీల కూడా దీన్ని ఆమోదించాలి. అయితే ఈ విషయంలో ఎన్డీఏ ఎక్కువ రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. ఆ పని సులువు అవుతుంది. 20 రాష్ట్రాల్లో ఎన్డీయే పార్టీలు అధికారంలో ఉంటే ఇండియా బ్లాక్ 10 చోట్ల అధికారంలో ఉంది. లోకసభలో 364 సీట్లు, రాజ్యసభలో 164 సీట్లు కావాలి. ప్రస్తుతం ఔఆంకి లోకసభలో 292 సీట్లు, రాజ్యసభలో 129 సీట్లు ఉన్నప్పటికీ బిల్లును ఆమోదించడానికి అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ లేదు. లోకసభలో 364 సీట్లు, అలాగే రాజ్యసభలో 164 సీట్లు అవసరం. కానీ ఇప్పుడు ఎన్డీఏకు ఆ బలం లేదు. దీంతో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఇండియా కూటమి పార్టీలు, అలాగే తటస్థ పార్టీల మద్దతు అవసరం. మరి అవి ఎంత వరకు సపోర్ట్ ఇస్తాయన్నది కీలకంగా మారుతోంది. జాతీయ ప్రయోజనాల గురించి ఆలోచించే పార్టీలు బిల్లుకు మద్దతు ఇస్తాయని ఎన్డీఏ నేతలు లెక్కలు వేసుకుంటున్నారు. 2027లో ఎన్నికలు జరిగితే 2032లో టెన్యూర్ ముగింపు. లోక్ సభతో పాటే ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు ఈ జమిలితో పదవీకాలానికి వచ్చిన ఇబ్బంది ఏమీ లేదు. కానీ వెనకా ముందు ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లోనే పరిస్థితి మారబోతోంది. అంటే 2026, 2027, 2028లో జరిగే రాష్ట్రాల అసెంబ్లీలు ఐదేళ్లు ప్రశాంతంగానే ఉంటుంది. ఆ తర్వాతే కథ మారుతుంది. అంటే 2027లో అసెంబ్లీ ఎన్నికలు జరిగితే.. ఆ టెన్యూర్ 2032లో ముగుస్తుంది. అంటే 2034లో జమిలి వస్తే.. రెండేళ్లకే పదవీకాలం ముగిసిపోతుంది. అంటే 2032లో ఎలక్షన్ జరిగితే 2034లో డిజాల్వ్ కావాల్సిందే అన్న మాట. సో అక్కడ కొంచెం ఇబ్బందికర పరిస్థితులు ఉంటాయి.

# తిరుపతిలో ఎవరికి వారే..యమునా తీరే

తిరుపతి, జూన్ 19, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైసీపీ రాజకీయం విచిత్రంగా తయారైంది. ఓ వైపు అక్రమ అరెస్టులు, మరో వైపు ప్రభుత్వ వైఫల్యాలు అంటూ.. వైసీపీ వెన్ను పోటు పుస్తకాల అవిష్కరణ కార్యక్రమాలు చేపడుతోంది. జిల్లా మామిడి రైతుల అందోళనల్ని క్యాష్ చేసుకోవాలని ప్రయత్నిస్తున్న వారికి సొంత తప్పిదాలు నెగిటివ్ అవుతున్నాయి. ఇలాంటి పరిస్థుతుల్లో ఐక్యతా రాగం వినిపించాల్సిన ప్రతిపక్ష నేతలు .. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు వ్యవహరిస్తూ.. క్యాడర్‌ను నిర్లక్ష్యం చేస్తుండటం.. పార్టీ శ్రేణులే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయంట. తల్లికి వందనం నిధుల విడుదలతో సర్వత్రా హర్షం. ఏడాది పాలన ముగిసిన సందర్భంగా కూటమి ప్రభుత్వం.. తల్లికి వందనం నిధులు విడుదల చేయడంతో.. సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గత ప్రభుత్వం ఇంటికొకరికి మాత్రమే అమ్మఒడి ద్వారా రూ.13వేలు ఇచ్చింది. అయితే కూటమి ప్రభుత్వం 13వేలు చొప్పున ఇంటిలో ఎంతమంది బడికి వెళ్ళే పిల్లలు ఉంటే అంతమందికి అందజేయడం, అది కూడా ఒకే రోజు బ్యాంకు అకౌంట్స్‌లో పడటంతో పాజిటివ్ గా మారిందని అంటున్నారు. ముఖ్యంగా జిల్లాలో మైనార్టీ కుటుంబాలకు అతి ఎక్కువ మొత్తం పడటంపై.. హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. పీలేరు నియోజకవర్గం కలికిరిలో అయితే ఏకంగా ఓ మైనార్టీ కుటుంబంలో 12 మందికి అమ్మకు వందనం కింద సాయం అదింది. కిలో మామిడికి రూ.4 సబ్సిడీ ప్రకటించిన ప్రభుత్వం. గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాలో మామిడి పంట ఈసారి పండింది. ఏకంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో.. ఐదులక్షల టన్నుల మామిడి ఉత్పత్తి అయింది. దానికితోడు గత రెండు సంవత్సరాలుగా పల్ప్ యూనిట్లలో మామిడి గుజ్జు నిల్వ ఉంది. మామిడి అమ్మకాలకు అంతర్జాతీయంగా సమస్యలు ఉన్నాయని అంటున్నారు. గుజ్జు ఎక్కువుగా ఎగుమతి అయ్యే యూరప్ దేశాలలో యుద్ధవాతావరణం వల్ల అమ్మకాలు సాగించలేక పోతున్నట్లు అధికార యంత్రాంగం చెపుతోంది. ఈ స్థితిలో మామిడికి కిలో నాలుగు రూపాయలు చొప్పున ప్రభుత్వం సబ్సిడి ప్రకటించింది. పల్ప్ యూనిట్లు కిలో రూ.8కి కొనాలని ఆదేశం. పల్ప్ యూనిట్లు కిలో 8 రూపాయలకు కొనాలని ప్రభుత్వం అదేశించింది. అయితే పల్ప్ యూనిట్లు ఈ విషయంలో తమకు బ్యాంకు నుంచి నిధులు ఇప్పించాలని మెలిక పెట్టాయి. చివరకు అధికారులు బ్యాంకర్లతో మాట్లాడి జిల్లాలో ఉన్న మెజార్టీ పల్ప్ యూనిట్లను తిరిగి తెరిపించే లోగా రైతులు రోడ్డెక్కారు. మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రమే వారికి మద్దతుగా ప్రెస్ నోట్ రీలీజ్ చేసారు. అయితే పెద్దిరెడ్డికి చెందిన పల్ప్ యూనిట్లలో.. ఎంతకు కొనుగోలు చేస్తున్నారని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. అయన యూనిట్లలో సైతం కేవలం 5-6 రూపాయలు ఇస్తున్నారని, అయన 8 రూపాయలు ఇచ్చి మాట్లాడాలని కౌంటర్ ఇస్తున్నారు. పాత పద్ధతిలో కూటమి పెద్దలపై రోజా విమర్శలు. మరో వైపు మాజీ మంత్రి రోజా పదేపదే సీఎం చంద్రబాబుతో పాటు లోకేష్, పవన్ లపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ మధ్య వరుసగా లోకేష్ , చంద్రబాబులపై రోజా పాత పద్ధతిలో విమర్శలు చేస్తున్నారు. లోకేష్‌ను మళ్లీ పప్పు అని సైతం విమర్శించారు. దాంతో పాటు తాజాగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్‌లపై దిగజారుడు విమర్శలు గుప్పించారని క్యాడర్ ఫైర్ అవుతోంది. తిరుపతిలో జరిగిన మీడియా సమావేశంలో సైతం ఇదే విదంగా మాట్లాడిన రోజాపై.. తెలుగు తమ్ముళ్లు నిప్పులు చెరుగుతూ కేసులు పెట్టడానికి సిద్ధమవుతున్నారు. రోజా రైతుల సమస్యల గురించి ఏమాత్రం పట్టించుకోకుండా వ్యక్తిగతంగా విమర్శలు గుప్పిస్తుండటంపై ప్రజల్లో కూడా చర్చ జరుగుతోంది. విజిలెన్స్ నోటీసులు పట్టించుకోని చెవిరెడ్డి. మరో వైపు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి వ్యవహారం మరింత హీటెక్కింది. మద్యం స్కామ్‌తో పాటు తుడా విజిలెన్స్ విచారణ ఇప్పుడు తెరమీదకు వచ్చింది. తుడాపై జరుగుతున్న విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్‌మెంటు విచారణకు సంబంధించి తుడా మాజీ చైర్మన్‌లు అయిన చెవిరెడ్డి, అయన కూమారుడు మోహిత్ రెడ్డిలకు నోటీసులు ఇచ్చినా పట్టించుకోక పోవడంతో , విజిలెన్స్ రెండో దఫా నోటీసులు జారీ చేసింది. వ్యక్తిగత సిబ్బందిని సిట్ వేధిస్తోందని చెవిరెడ్డి విమర్శలు. మరో వైపు మద్యం కేసులో తన వ్యక్తిగత సిబ్బందిని సిట్ వేధిస్తోందని చెవిరెడ్డి విమర్శిస్తున్నారు. తాజాగా చెవిరెడ్డికి గత పది సంవత్సరాలు.. గన్ మ్యాన్ గా పనిచేసిన మదన్‌రెడ్డి డీజీపీకి రాసినట్లు చెబుతున్న లేఖ బయటకు రావడంతో.. వ్యవహారం మరింత హీట్ ఎక్కింది. తనను టార్గెట్ చేసి కావాలని కేసులో ఇరికించడానికి.. జరుగుతున్న ప్రయత్నమే ఇదని చెవిరెడ్డి చెప్పుకుంటున్నారు. దానికి విదేశాలకు వెళ్లాలనుకున్న చెవిరెడ్డిని లుక్ అవుట్ నోటీసులు ఉండటంతో.. బెంగుళూరు విమానాశ్రయంలో పోలీసులు అడ్డుకున్నట్లు తెలుస్తోంది. ఆ విషయం బయటకు పొక్కడంతో త్వరలో చెవిరెడ్డి అరెస్ట్ ఖాయమని వైసీపీ శ్రేణుల్లోనే చర్చ జరుగుతోంది. ఈ వ్యవహారాలన్నీ చూస్తూ జిల్లాకు చెందిన పలువురు వైసీపీ సీనియర్లు బయటకు వచ్చి మాట్లాడటానికే భయపడుతుండటంతో వైసీపీ క్యాడర్ దిక్కులేకుండా తయారైందంటున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ లో జగన్ కు ప్రమాదం!

హైదరాబాద్, జూన్ 19, వైయస్సార్ కాంగ్రెస్నేతలు కేసుల్లో చిక్కుకొని విలవిలలాడుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో జరిగిన అవినీతిని బయటకు తీస్తోంది. ఇప్పటికే మద్యం కుంభకోణంలో కీలక నేతలు అరెస్ట్ అయ్యారు. మరికొందరు అరెస్ట్ అవుతారని ప్రచారం సాగుతోంది. వల్లభనేని వంశీ మోహన్ రిమాండ్ లో ఉన్నారు. మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సైతం జైల్లోనే ఉన్నారు. ఇప్పుడు తాజాగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. మరోవైపు కోల్ కత్తా విమానాశ్రయంలో మాజీ మంత్రి కొడాలి నానిని పోలీసుల అదుపులోకి తీసుకున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఈ వరుస పరిణామాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న జగన్మోహన్ రెడ్డికి మరో షాక్ తగిలేలా ఉంది. తెలంగాణలో పోన్ ట్యాపింగు బాధితులు ఏపీకి చెందిన నేతలు కావడంతో జగన్ సర్కార్ హస్తంపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల, ప్రస్తుత సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఫోన్లు అప్పట్లో ట్యాపింగ్ కు గురైనట్లు తాజా విచారణలో తెలుస్తోంది. జగన్మోహన్ రెడ్డికి రాజకీయ లబ్ధి చేకూర్చేందుకు అప్పటి తెలంగాణ సర్కార్ ఈ ఫోను ట్యాపింగుకు పాల్పడినట్లు అనుమానాలు ఉన్నాయి.వైయస్ షర్మిల తెలంగాణలో పార్టీని ఏర్పాటు చేశారు. అప్పట్లో కెసిఆర్ అధికారంలో ఉండేవారు. జగన్మోహన్ రెడ్డికి ఆయన అత్యంత స్నేహితుడు కూడా. దీంతో కెసిఆర్ కు వ్యతిరేకంగా షర్మిల తెలంగాణలో పార్టీని పెట్టడాన్ని జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకించారు. మరోవైపు కుటుంబ విభేదాలు తలెత్తిన నేపథ్యంలో తనకు వ్యతిరేకంగా షర్మిల గళం ఎత్తుతారని జగన్మోహన్ రెడ్డి భావించారు. అయితే షర్మిల ఒకానొక దశలో జగన్మోహన్ రెడ్డిని వ్యతిరేకించే మీడియాతో ఎక్కువగా టచ్లోకి వెళ్లారు. ఆమె ఏపీ రాజకీయాల వైపు వస్తున్నారని తెలిసి జగన్ జాగ్రత్త పడినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా షర్మిల ఫోన్ ట్యాప్ చేసినట్లు తాజాగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు తెరపైకి వచ్చింది. అప్పట్లో కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ సర్కార్ రాజకీయ ప్రత్యర్థుల సమాచారాన్ని తెలుసుకునేందుకు ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడిందన్న ఆరోపణలు ఉన్నాయి. దీనికి బాధిత వర్గాలుగా కాంగ్రెస్, బిజెపి, టిడిపి నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా అప్పటి కీలక అధికారిని ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేపడుతోంది. ఈ క్రమంలో ఏపీలో జగన్మోహన్ రెడ్డికి రాజకీయంగా లబ్ధి చేకూర్చేందుకు చంద్రబాబుతో పాటు లోకేష్ ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు సదరు అధికారి విచారణలో వెల్లడించినట్లు ప్రచారం నడుస్తోంది. అప్పట్లో జగన్మోహన్ రెడ్డి కోరిక మేరకు తెలంగాణ సర్కార్ ఇదంతా చేయించిందని తాజాగా విచారణలో వెలుగు చూడడం సంచలనంగా మారింది.అయితే ఇప్పటివరకు జగన్మోహన్ రెడ్డి పై నమోదైన అవినీతి కేసులు కంటే.. ఫోన్ ట్యాపింగ్ కేసులు తీవ్రమైనవి. ఈ విషయంలో కెసిఆర్ తో పాటు జగన్మోహన్ రెడ్డి పై సైతం ఉచ్చు బిగిస్తున్నట్లు తెలుస్తోంది. నిజంగా ఫోన్ ట్యాపింగు అనేది తీవ్రమైన నేరము. గతంలో చాలా ప్రభుత్వాలతో పాటు నేతలు దీనికి మూల్యం చెల్లించుకున్నారు. తప్పకుండా ఈ ఇద్దరి నేతలపై గట్టిగానే ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇప్పుడు ఉన్న కేసులు చాలావు అన్నట్టు.. ఫోన్ ట్యాపింగ్ కేసు మెడకు చుట్టుకోవడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన ఆందోళన కలిగిస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# యోగాంధ్ర వరల్డ్ రికార్డుకు సిద్ధం..

**ఆర్కే బీచ్ వద్ద భారీ ఏర్పాట్లు**

**ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ ఉప ముఖ్యమంత్రి కె.పవన్‌కల్యాణ్ సహా 175 దేశాల ప్రతినిధులు యోగా కార్యక్రమంలో పాల్గొంటారు**

**తెదేపా నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు**



విశాఖ - 19 జూన్ విశాఖపట్నంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌తో పాటు 175 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు తెలిపారు. బీచ్ రోడ్డు వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడుతూ, అంతర్జాతీయ యోగా దినోత్సవం సదంర్భంగా నిర్వహించే కార్యక్రమంలో ప్రపంచ రికార్డు స్థాయిలో జరుగుతుందని, విశాఖ నుంచి భీమిలి వరకూ 29.8 కి.మీ. పొడవున కార్యక్రమం నిర్వహిస్తామని, ఒక్క బీచ్ రోడ్డులోనే 3.26 లక్షల మంది పాల్గొంటారని చెప్పారు. ఇంకా జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పాల్గొనే వారితో కలిపితే మొత్తం ఐదు లక్షల మంది అవుతారన్నారు. వైజాగ్ సముద్రం ఒడ్డున ప్రపంచ స్థాయిలోనే నిలిచిపోయేలాగా సీఎం చంద్రబాబు ప్రణాళిక చేస్తున్నారని తెలిపారు. యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండని ఆయన పిలుపునిచ్చారు.

# బాధితులను పరామర్శించిన కలెక్టర్

అన్నమయ్య,డిజిటల్ అసిస్టెంట్ దాడిలో గాయపడ్డ బాధితులను న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పరామర్శించారు. బుధవారం డిజిటల్ అసిస్టెంట్ దాడిలో గాయపడ్డ గండువారిపల్లి కు చెందిన బాధితుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం తరపున క్షమాపణలు తెలిపి బాధితులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు జిల్లా కలెక్టర్ .ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తించిన గుమ్మసముద్రం డిజిటల్ అసిస్టెంట్ బాబా ఫక్రుద్దీన్ పై బి.కొత్తకోట పోలీస్ స్టేషన్ లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మరియు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసారు. అలాగే శాఖపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని బాధితులకు హామీ ఇచ్చారు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి.డిజిటల్ అసిస్టెంట్ విధులనుండి తొలగించి ఎంక్వయిరీ ఆఫీసర్ గా మదనపల్లి సబ్ కలెక్టర్ వేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం తరపునుండి తల్లికి వందనం నిధులను వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని బాధితుల వైద్య ఖర్చులను పూర్తిగా తన సొంత నిధులను చెల్లిస్తానని ప్రభుత్వం తరపున పూర్తిగా అండగా ఉంటామని తెలిపారు. బాధితుల కుటుంబానికి ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో వస్తున్నాయో లేదో అని బాధితులను అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట జిల్లా ఆదనపు కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్,బి.కొత్తకోట తహసిల్దార్ భావాజాన్ ఎంపీడీవో కృష్ణవేణి మండల అధికారులు ఉన్నారు.

# పెళ్లింట విషాదం

**డాన్స్ విషయంలో ఘర్షణ..కత్తిపోట్లు**

**యువకుడి మృతి**

నర్సాపురం,పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం మండలం కొత్త నవరసపురం గ్రామంలో పెళ్లిలో విషాదం నెలకొంది. పెళ్లిలో ఆనందంతో వేసే డాన్సుల దగ్గర కొత్త నవరసపురం గ్రామానికి చెందిన ఈద సునీల్, అదే గ్రామానికి చెందిన జవదాల విజయ్ శేఖర్ ల మధ్య మాటల యుద్ధం తలెత్తి గొడవలకు దారి తీసింది. ఈ క్రమంలో సునీల్ రెచ్చిపోయి విజయ్ శేఖర్ ను గోడకేసి కొట్టడంతో తలకి బలమైన గాయం కావడంతో పాటు , కత్తితో పొడిచాడు తీవ్రంగా గాయపడిన అతన్ని ముందుగా నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక వైద్యం అనంతరం కాకినాడకు తీసుకువెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ ఉండగా మృతి చెందాడు. దీంతో గ్రామంలో విజయ శేఖర్ కుటుంబంలో విషాదం చోటు చేసుకునీది.

# వైభవంగా స్వామివారి స్వర్ణ పుష్పార్చన

సింహాచలం ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామి వారికి 108 బంగారు సంపెంగలతో అత్యంత వైభవంగా స్వర్ణపుష్పార్చన స్వర్ణపుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చణ అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు

# శ్రీవారికి దర్శించుకున్న మంత్రి వివేక్

తిరుమల తెలంగాణ కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గురువారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. మంత్రి బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చా . ఆ దేవదేవుని ఆశీస్సులు తీసుకోవడం చాలా సంతోషంగా ఉంది . తెలంగాణ ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలని, సంక్షేమ పథకాలు అమలు కావాలని శ్రీవారిని ప్రార్థించా. ఇందిరమ్మ ఇల్లుల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఇందిరమ్మ పక్క ఇళ్లలు కట్టిస్తే 12 ఏళ్ల తెలంగాణ ప్రజల కల నెరవేరుతుంది. రైతు భరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ, సన్నబియ్యం వితరణతో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు.

# బాలింత మృతి..బంధువుల అందోళన

శ్రీకాకుళం,రాజాం సన్రైజ్ హాస్పిటల్ లో బాలింత మృతి చెందడం కలకలం రేపింది. వైద్యురాలు మాధవిలత నిర్లక్ష్యంతో నిండు బాలింత మృతి చెందిదని బంధువులు ఆరోపించారు. హాస్పిటల్ ఎదురుట బంధువులు ఆందోళనకు దిగారు. డాక్టర్ తలే రాజేష్,సిబ్బందితో వాగ్వాదం తోపులాట జరిగింది. దాంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలంటూ బాదితులు డిమాండ్ చేపసారు. పోలీసులు రంగ ప్రవేశం చేసారు. వైఎస్ఆర్సిపి పార్టీ రాజాం నియోజకవర్గ ఇంచార్జ్ తలే రాజేష్ హాస్పిటల్లో ఘటన జరిగింది

కందనవోలు
శుక్రవారం 20- 06-2025



# స్పోర్ట్స్ న్యూస్

## నితీష్ రెడ్డి, కరుణ్ నాయర్ ఔట్.. ఇంగ్లండ్‌తో తొలి టెస్ట్ ఆడే భారత తుది జట్టు ఇదే!

ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌కు టీమిండియా సిద్దమైంది. శుక్రవారం(జూన్ 20) లీడ్స్ వేదికగా మొదలయ్యే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్‌తోనే డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్ ప్రారంభం కానుంది. టీమిండియా స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. శుభ్‌మన్ గిల్ సారథ్యంలో టీమిండియా ఈ సిరీస్ ఆడనుంది. కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ నేపథ్యంలో సాయి సుదర్శన్, కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్‌లకు అవకాశం దక్కింది. అయితే తొలి టెస్ట్‌లో టీమిండియా కాంబినేషన్ ఎలా ఉంటుందనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ముఖ్యంగా టెస్ట్ క్రికెట్‌క వీడ్కోలు పలికిన రోహిత్, కోహ్లీ స్థానాలను ఎవరు భర్తీ చేస్తారనేది కూడా ఆసక్తికరంగా మారింది.తొలి టెస్ట్‌లో యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించే అవకాశం ఉంది. అనుభవంతో పాటు స్వింగ్ బాల్స్‌ను సమర్థవంతంగా ఆడగలిగే నైపుణ్యం కలిగిన కేఎల్ రాహుల్‌ను ఓపెనర్‌గా ఆడించనుంది. లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కూడా కలిసిరానుంది. మూడో స్థానంలో సాయి సుదర్శన్, నాలుగో స్థానంలో శుభ్‌మన్ గిల్, ఐదో స్థానంలో కరుణ్ నాయర్ బరిలోకి దిగనున్నారు. అయితే కరుణ్ నాయర్‌కు గాయమైనట్లు వార్తలు వస్తున్నాయి. నెట్స్‌లో ప్రసిధ్ కృష్ణ వేసిన బంతి కరుణ్ నాయర్ పక్కటెముకలకు బలంగా తాకింది. అయితే గాయం తీవ్రత ఎక్కువగా లేదని తెలుస్తున్నా.. ముందస్తు చర్యల్లో భాగంగా పక్కనపెట్టవచ్చనే అభిప్రాయం కలుగుతోంది. ఒకవేళ కరుణ్ నాయర్ ఆడకపోతే అతని స్థానంలో అభిమన్యు ఈశ్వరన్ లేదా ధ్రువ్ జురెల్ బరిలోకి దిగవచ్చు. ఎక్స్‌ట్రా స్పిన్నర్ అవసరం అనుకుంటే వాషింగ్టన్ సుందర్‌ను ఆడించవచ్చు.వికెట్ కీపర్ రిషబ్ పంత్ 6వ స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. అయితే లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం పంత్‌ను అప్‌ది ఆర్డర్ ఆడించే ఛాన్స్‌లు కూడా ఉన్నాయి. ఏకైక స్పిన్నర్ రవీంద్ర జడేజా ఆడనుండగా.. పేస్ ఆల్‌రౌండర్‌గా శార్దూల్ ఠాకూర్ బరిలోకి దిగనున్నాడు. ఇంట్రాస్క్వాడ్ మ్యాచ్‌లో శార్దూల్ ఠాకూర్ మెరుగైన ప్రదర్శన చేశాడు. ఈక్రమంలోనే నితీష్ స్థానంలో శార్దూల్‌ను ఆడించనున్నారు. పేసర్లుగా మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా, ప్రసిధ్ కృష్ణలు ఆడనున్నారు. ఇంగ్లండ్ కండీషన్స్ నేపథ్యంలో టీమిండియా ముగ్గురు పేసర్లు, ఒక స్పిన్నర్‌తో ఆడనుంది. ఓ పేస్ ఆల్‌రౌండర్ నాలుగో బౌలర్‌గా సేవలందించనున్నాడు. ఇక ఇద్దరు స్పిన్నర్లు కావాలనుకుంటే మాత్రం కుల్దీయాదవ్ తుది జట్టులోకి వస్తాడు. అప్పుడు ఓ బ్యాటర్‌పై వేటు పడుతుంది. కానీ కండిషన్స్ నేపథ్యంలో ఒక్క స్పిన్నర్‌తోనే ఆడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.



భారత్ తుది జట్టు(అంచనా): యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్(కెప్టెన్), కరుణ్ నాయర్/ధ్రువ్ జురెల్, రిషబ్ పంత్(కీపర్), రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా, ప్రసిధ్ కృష్ణ.

ఇంగ్లండ్ పర్యటనకు ఎంపికైన భారత జట్టు:

శుభ్‌మన్ గిల్(కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ కుమార్ రెడ్డి, రిషభ్ పంత్ (వైస్ కెప్టెన్), ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానా, కుల్దీప్ యాదవ్.

## టీమిండియాకు బిగ్ షాక్.. స్టార్ ప్లేయర్‌కు గాయం!



ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్ ప్రారంభానికి ముందే టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. స్టార్ బ్యాటర్ కరుణ్ నాయర్ నెట్స్‌లో గాయపడినట్లు తెలుస్తోంది. నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో ప్రసిధ్ కృష్ణ వేసిన బంతి కరుణ్ నాయర్‌కు బలంగా తాకినట్లు సమాచారం. దీంతో అతని పక్కటెముకలకు గాయమైందని వార్తలు వస్తున్నాయి. ఈ గాయం ధాటికి అతను ఇబ్బంది పడ్డాడని, ఆ తర్వాత మరోసారి బ్యాటింగ్ చేశాడని తెలుస్తోంది. అయితే గాయం తీవ్రత ఎక్కువైతే అతను తొలి టెస్ట్‌కు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి.ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌లో టీమిండియాకు కరుణ్ నాయర్ చాలా కీలకం. అతనికి కూడా ఈ సిరీస్ చాలా ముఖ్యం. 8 ఏళ్ల తర్వాత అతను మళ్లీ టీమిండియాలో చోటు దక్కించుకున్నాడు. కరుణ్ నాయర్ చివరిసారిగా 2017లో టెస్ట్ మ్యాచ్ ఆడాడు. ఈ మధ్య దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణించిన కరుణ్ నాయర్.. సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడంతో టీమిండియా పిలుపును అందుకున్నాడు.కౌంటీ క్రికెట్ ఆడిన అనుభవం కూడా ఉండటంతో సెలెక్టర్లు అతనికి అవకాశం ఇచ్చారు. 2023, 2024 కౌంటీ ఛాంపియన్‌షిప్ సీజన్లలో నార్తంప్టన్ షైర్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 10 మ్యాచ్‌ల్లో 736 పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీ కూడా ఉంది. రంజీ ట్రోఫీలో విదర్భ తరఫున 16 ఇన్నింగ్స్‌ల్లో 863 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలతో పాటు రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. విజయ్ హజారే ట్రోఫీలో 8 ఇన్నింగ్స్‌ల్లో 779 పరుగులు చేశాడు.సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ 6 ఇన్నింగ్స్‌ల్లో 255 పరుగులు చేశాడు. ఈ ప్రదర్శనతో ఐపీఎల్ 2025 సీజన్‌లో కూడా అవకాశం అందుకున్న కరుణ్ నాయర్.. మెరుగైన ప్రదర్శన చేశాడు. ఇంగ్లండ్ పర్యటనలో భారత్-ఏ తరఫున ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో డబుల్ సెంచరీ సాధించి సూపర్ జోష్‌లో ఉన్నాడు. లీడ్స్ వేదికగా శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్‌లో టీమిండియా మెరుగైన ప్రదర్శన చేయాలంటే.. కరుణ్ నాయర్ ఆడటం కీలకం. ఈ క్రమంలోనే అతని గాయం వార్తలు అభిమానులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

## భారత్‌కు తొలి పరీక్ష..! రేపటి నుంచి ఇంగ్లండ్‌తో టెస్ట్.. హెడింగ్లీ పిచ్ రిపోర్ట్ ఇదే..!

టీమిండియా?ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగే ఐదు టెస్టుల సిరీస్ ప్రారంభం కానున్నది. జూన్ 20న లీడ్స్‌లోని హెడింగ్లీ మైదానంలో శుక్రవారం నుంచి తొలి టెస్ట్ మొదలవనున్నది. ఇప్పటికే భారత జట్టు లీడ్స్ చేరగా.. ఆతిథ్య ఇంగ్లండ్ జట్టు హెడింగ్లీలోనే శిబిరం ఏర్పాటు చేసుకున్నది. ఈ నేపథ్యంలో హెడింగ్లీ పిచ్ స్వభావం ఎలా ఉంటుందనే దానిపై చర్చ మొదలైంది. లీడ్స్ గ్రౌండ్ హెడ్ రిచర్డ్ రాబిన్సన్ వివరాలు వెల్లడించారు. 'ప్రస్తుతం వాతావరణం పొడిగా ఉంది. ఫలితంగా మంచి బ్యాటింగ్ పిచ్ తయారైంది. తొలి రోజు పేసర్లకు సహకరిస్తే, ఆపై పిచ్ నెమ్మదిగా మారే అవకాశం ఉంది' అని వెల్లడించారు. ఇంగ్లాండ్ జట్టు అనుసరిస్తున్న 'బజ్‌బాల్' ఆటశైలికి అనుకూలంగా ఉంటుందన్నారు. అయితే, ఈ పిచ్ యువ భారత బ్యాటింగ్ లైనప్‌కు పరీక్షగా మారవచ్చని రాబిన్సన్ అభిప్రాయం వ్యక్తం చేశారు.గతంలో ఈ మైదానంలో భారత్ ఎక్కువగా మ్యాచ్‌లు ఆడకపోవడం, ఈసారి టెస్ట్ సిరీస్ తొలి మ్యాచ్ ఇక్కడే జరగడం విశేషం. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన నేపథ్యంలో.. యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఈ మ్యాచ్‌లో జడేజా, కేఎల్ రాహుల్ వంటి సీనియర్లు కీలక పాత్ర పోషించనున్నారు. యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్‌లకు కీలక అవకాశంగా మారనుంది. ఇదిలా ఉంగా.. తొలి టెస్టు ఇప్పటికే ఇంగ్లండ్ జట్టును ప్రకటించింది. బెన్ స్టోక్స్ సారథ్యంలోని ఇంగ్లండ్ ఐదుగురు స్పెషలిస్ట్ బ్యాటర్లు, ఇద్దరు పేస్ ఆల్‌రౌండర్లు, ఒకే ఒక స్పిన్నర్, ముగ్గురు పేసర్లతో బరిలోకి దిగనుంది. జాక్ క్రాలె, బెన్ డకెట్, ఒలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జెమీ స్మిత్, క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్స్, జోష్ టంగ్, షోయబ్ బషీర్‌కు జట్టులో చోటు కల్పించింది. మరో వైపు భారత జట్టు కూర్పుపై కసరత్తు చేస్తున్నది.



## రోహిత్ కాదు.. కోహ్లీ రిటైర్మెంట్ వల్లే టీమిండియాకు నష్టం: ఇంగ్లండ్ మాజీ క్రికెటర్



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ రిటైర్మెంట్‌పై ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ జెఫ్రీ బాయ్‌కాట్‌ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. మానసికంగా అలసిపోవడంతోనే కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించాడని ఓ దినపత్రికకు రాసిన కాలమ్‌లో పేర్కొన్నాడు. కోహ్లీ రిటైర్మెంట్ టీమిండియాకు కోలుకోని దెబ్బ అని అభిప్రాయపడ్డాడు. రోహిత్ శర్మ కూడా రిటైర్మెంట్ ప్రకటించినప్పటికీ.. కోహ్లీ గైర్హాజరే టీమిండియాకు నష్టం చేస్తుందని అభిప్రాయపడ్డాడు. కోహ్లీ గైర్హాజరీ ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా విజయవకాశాలను ప్రభావితం చేస్తుందన్నాడు.'విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అవ్వడం టీమిండియా విజయవకాశాలపై ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా ఇంగ్లండ్ పర్యటనలో కోహ్లీ లేకుండా ఆడటం టీమిండియా సవాలే. ఎందుకంటే కోహ్లీ మూడు ఫార్మాట్లలో అత్యుత్తమ బ్యాటర్. గత కొన్నేళ్లుగా భారత్ తీరికలేని క్రికెట్ ఆడుతోంది. దాంతో విరాట్ కోహ్లీకి తగినంత విశ్రాంతి లేకుండా పోయింది. దాంతో అతను మానసికంగా అలసిపోయాడు. ఎంత ప్రతిభ, అనుభవం ఉన్నా.. మానసిక ప్రశాంతత లేకుంటే త్వరగా అలసిపోతారు. కోహ్లీ విషయంలో ఇదే జరిగింది. రోహిత్ గొప్ప బ్యాటర్ అయినప్పటికీ అతని టెస్ట్ రికార్డ్ అంత గొప్పగా ఏం లేదు. పైగా అతను కొన్నేళ్లుగా నిలకడలేమి ప్రదర్శన కనబరుస్తున్నాడు. అందుకే రోహిత్ రిటైర్మెంట్ భారత జట్టుకు పెద్దగా నష్టం చేయకపోయినా..కోహ్లీ రిటైర్మెంట్ టీమిండియాపై తీవ్ర ప్రభావం చూపనుంది.'అని బాయ్‌కాట్ తన కాలమ్‌లో రాసుకొచ్చాడు.శుభ్‌మన్ గిల్.. ఈ ఎక్స్‌ట్రాలే వద్దు! నువ్వేం తోపు కాదు!శుభ్‌మన్ గిల్.. ఈ ఎక్స్‌ట్రాలే వద్దు! నువ్వేం తోపు కాదు!బాయ్‌కాట్ చెప్పినట్లుగా గత కొన్నేళ్లుగా టీమిండియా తీరిక లేని క్రికెట్ ఆడుతోంది. బ్రాడ్‌కాస్టర్స్, ప్రకటనదారుల మధ్య తీవ్ర పోటీ నెలకొనడంతో టీమిండియా ఎక్కువ మ్యాచ్‌లు ఆడుతోంది. ఏడాదిలో 9-10 నెలలు అంతర్జాతీయ క్రికెట్ ఆడుతుండగా.. మరో రెండు నెలలు ఐపీఎల్ ఆడుతున్నారు. కోహ్లీ.. కొన్ని సిరీస్‌లకు దూరంగా ఉన్నా.. 8 నెలల పాటు క్రికెట్ ఆడేవాడు. ముఖ్యంగా టెస్ట్ సిరీస్‌లు, ఐసీసీ టోర్నీలు, ఐపీఎల్ వంటి వాటిని ఖచ్చితంగా ఆడేవాడు. ఈ క్రమంలోనే విరాట్ కోహ్లీ ఆట గాడి తప్పింది. వరుస వైఫల్యాలతో అతను తీవ్ర ఒత్తిడికి గురయ్యాడు. చివరకు ఆట నుంచి తప్పుకున్నాడు.

## తొలి టెస్ట్.. ఫ్రీగా ఎలా చూడాలంటే..?





భారత్ వర్సెస్ ఇంగ్లండ్ ఐదు టెస్ట్‌ల సిరీస్‌కు రంగం సిద్దమైంది. మరికొద్ది గంటల్లో లీడ్స్ వేదికగా మొదలయ్యే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్‌తోనే డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్ ప్రారంభం కానుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. శుభ్‌మన్ గిల్ సారథ్యంలో టీమిండియా ఈ సిరీస్ ఆడనుంది. అయితే లీడ్స్ వేదికగా జరిగే తొలి టెస్ట్ భారత కాలమానం ప్రకారం ఎప్పుడు ప్రారంభమవుతుంది, ఏ ఛానెల్‌లో మ్యాచ్‌లు వస్తాయి, ఫ్రీగా ఎలా చూడాలనే పూర్తి వివరాలను తెలుసుకుందాం.భారత్, ఇంగ్లండ్ మధ్య తొలి టెస్ట్ హెడింగ్లీలోని లీడ్స్ మైదానం వేదికగా జరగనుంది. శుక్రవారం(జూన్ 20) ప్రారంభం కానున్న ఈ మ్యాచ్ ఐదు రోజుల పాటు జరగనుంది. శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని టీమిండియా ఈ మ్యాచ్ ఆడనుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27లో భాగంగా టీమిండియా ఆడే తొలి సిరీస్ ఇదే.భారత కాలమానం ప్రకారం ఈ మ్యాచ్ మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభమవుతుంది. అరగంట ముందుగానే టాస్ వేయనున్నారు. ఈ మ్యాచ్‌లను ఓటీటీ ఫ్లాట్‌ఫామ్స్ జియో హాట్‌స్టార్, సోనీ లివ్‌తో పాటు సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానెల్స్‌లో చూడవచ్చు. డీడీ స్పోర్ట్స్‌లో ఉచితంగా ఎలాంటి రుసుము లేకుండా ఈ మ్యాచ్‌లను వీక్షించవచ్చు. సాధారణంగా విదేశీ గడ్డపై జరిగే మ్యాచ్‌లను డీడీ స్పోర్ట్స్‌లో ప్రసారం చేయరు. కానీ ఈ సిరీస్‌ను ఫ్రీగా ప్రసారం చేయనున్నారు.ఈ మ్యాచ్‌కు బరిలోకి దిగే తుది జట్టును ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు(ఈసీబీ) ఇప్పటికే ప్రకటించింది. 11 మంది సభ్యుల వివరాలను వెల్లడించింది. బెన్ స్టోక్స్ సారథ్యంలో బరిలోకి దిగనుంది. భారత్ తమ తుది జట్టును ఇంకా ప్రకటించలేదు. టాస్ సమయంలోనే వెల్లడించే ఛాన్స్ ఉంది.

ఇంగ్లండ్: జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, జేమీ స్మిత్(కీపర్), బెన్ స్టోక్స్(కెప్టెన్), క్రిస్ వోక్స్, జోష్ టోంగ్, బ్రైటన్ కార్స్, షోయబ్ బషీర్.

భారత్ తుది జట్టు(అంచనా): యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్(కెప్టెన్), కరుణ్ నాయర్, రిషభ్ పంత్(కీపర్), రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా, ప్రసిధ్ కృష్ణ.

## యశస్వి జైస్వాల్‌ను కుక్కతో పోల్చిన ఆసీస్ మాజీ క్రికెటర్.. ఫ్యాన్స్ ఫైర్!

టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌పై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. జైస్వాల్‌ను కుక్కతో పోల్చాడు. ఈ వ్యాఖ్యలపై భారత అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని జైస్వాల్‌కు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని సోషల్ మీడియా వేదికగా డిమాండ్ చేస్తున్నారు. యశస్వి జైస్వాల్ ఆటతీరును కొనియాడుతూ గిల్‌క్రిస్ట్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు టీమిండియా వెళ్లిన విషయం తెలిసిందే. శుక్రవారం నుంచి లీడ్స్ వేదికగా మొదలయ్యే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌తో డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్‌కు కూడా తెరలేవనుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంతో శుభ్‌మన్ గిల్ సారథ్యంలో టీమిండియా ఈ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌ను ఉద్దేశించి మాట్లాడిన ఆడమ్ గిల్‌క్రిస్ట్.. యశస్వి జైస్వాల్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు.ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియాకు జైస్వాల్ కీలకంగా మారుతాడని, అతను టీమిండియా తదుపరి స్టార్ అని కొనియాడాడు. అయితే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సందర్భంగా మిచెల్ స్టార్క్‌తో జైస్వాకు జరిగిన మాటల యుద్ధాన్ని ప్రస్తావిస్తూ 'ప్రతీ కుక్కకూ ఓ రోజు వస్తుంది'అనే సామెతను ఉపయోగించాడు. ఆ రోజు స్టార్క్‌పై జైస్వాల్ పైచేయి సాధించి అద్భుతంగా ఆడాడని, అది అతని రోజని గిల్‌క్రిస్ట్ చెప్పుకొచ్చాడు.'యశస్వి జైస్వాల్.. టీమిండియా తదుపరి సూపర్ స్టార్. విదేశాల్లో ఎలా ఆడాలో భారత ఆటగాళ్లకు చూపించాడు. ఓవర్‌సీస్ కండిషన్స్‌లో అతను ఇంకాస్త మెరుగైన ప్రదర్శన చేయాలి. క్రీజులో ఎక్కువ సమయం గడపాలి. ఓపికగా బ్యాటింగ్ చేయాలి. ఇంగ్లండ్ పర్యటనలో మెరుగ్గా రాణిస్తాడని ఆశిస్తున్నా. ఆస్ట్రేలియా పర్యటనలో స్టార్క్-జైస్వాల్ మధ్య నెలకొన్న వివాదం క్రికెట్ పరంగా మంచిదే. ఆటలో ఇలాంటి ఘటనలు సహజం. ప్రతీ కుక్కకూ ఒక రోజు వస్తుంది.

# లివర్ క్యాన్సర్... ఈ లక్షణాలు కనిపిస్తే జాగ్రత్త!



ఆరోగ్యమే మహా భాగ్యం అంటారు. అందుకే ఆరోగ్యం విషయంలో ప్రతీ ఒక్కరికీ సరైన అవగాహన ఉండాలి. మన ఆరోగ్యం మన చేతుల్లో అనే విషయం అందరికీ తెలిసి ఉండాలి. మానవ శరీరంలో అత్యంత ముఖ్యమైన ఆర్గాన్ లో ఒకటి కాలేయం. మన శరీరంలో అనేక ముఖ్యమైన పనులు చేసేదిగా దీనికి గుర్తింపు ఉంది. లివర్ సరిగా పనిచేస్తేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. కాలేయం జీర్ణక్రియకు మూలం ముఖ్యంగా రక్తాన్ని శుద్ధి చేయడం, మన జీర్ణక్రియకు సహాయపడడం వంటి పనులు కాలేయం చేస్తుంది. కాలేయం మన శరీరంలో ఉన్న రక్తంలో ఉన్న మలినాలను శుద్ధి చేయడానికి సహాయపడుతుంది. పైత్య రసాన్ని ఉత్పత్తి చేసి కొవ్వులను జీర్ణం చేయడంలో సహాయం చేస్తుంది. మన జీర్ణక్రియకు కాలేయం దోహదం చేస్తుంది. కాలేయం గ్లూకోస్ ను గ్లైకోజెన్ రూపంలో నిల్వ చేస్తుంది. కాలేయం సరిగ్గా పని చేస్తేనే మనం ఆరోగ్యంగా ఉంటాం మన శరీరానికి కావలసిన శక్తిని ఇస్తుంది. కాలేయం శరీరంలోని హానికరమైన పదార్థాలను నిర్వీర్యం చేసి శరీరానికి హాని కలగకుండా కాపాడుతుంది. అటువంటి కాలేయం సరిగ్గా పని చేస్తేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే అటువంటి కాలేయానికి కూడా క్యాన్సర్ ప్రమాదం పొంచి ఉంది. అందుకే మనం కాలేయ ఆరోగ్యంపైన దృష్టి పెట్టాలి. ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలి. మంచి జీవన శైలిని అలవర్చుకోవాలి. పెను ప్రమాదాలు రాకుండా చూసుకోవాలి. కాలేయ క్యాన్సర్ లక్షణాలు క్యాన్సర్ మహమ్మారి ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఆందోళనకరంగా మారుతున్న తరుణంలో కాలేయ క్యాన్సర్ గురించి తెలుసుకోవలసిన అవసరం ప్రతి ఒక్కరికి ఉంది. కాలేయ క్యాన్సర్ యొక్క లక్షణాలు ప్రారంభ దశలలో గుర్తించడం కష్టంగా ఉండవచ్చు. కానీ కాలక్రమేణా లక్షణాలు మరింత స్పష్టంగా కనిపిస్తాయి. కొన్ని కాలేయ క్యాన్సర్ యొక్క సాధారణ లక్షణాలను గమనించినట్లయితే ఇందులో అకస్మాత్తుగా బరువు తగ్గడం ఒకటి ప్రధానంగా కనిపిస్తుంది.. ఇంకా ఎన్నో ప్రయోజనాలు ఈ లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చెయ్యొద్దు కుడివైపున ఎగువన పొత్తికడుపులో నొప్పి, చర్మం కళ్ళు పసుపు రంగులోకి మారడం అంటే కామెర్లు రావడం, శరీరం దురదకు గురి కావడం, పొట్ట లేదా కాళ్లలో వాపు, వికారం లేదా వాంతులు వంటి లక్షణాలు కనిపించడం, అలసటగా ఉండడం, శరీరం బలహీనంగా అనిపించడం కాలేయ క్యాన్సర్ లో ప్రధానమైన లక్షణాలుగా ఉంటాయి. లక్షణాలు కనిపించినప్పుడు అసలే నిర్లక్ష్యం చేయకూడదు.

# పాలకూరతో బరువుకు చెక్.. ఇంకా ఎన్నో ప్రయోజనాలు

పాలకూర మంచి పోషకాహారం. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందిన ఆకుకూర పాలకూర. ఇది పోషకాలు సమృద్ధిగా ఉండి, తక్కువ క్యాలరీలతో ఉంటుంది. పాలకూర బరువు తగ్గాలని చూస్తున్న వారికి



అద్భుతమైన ఎంపికగా మనం చెప్పవచ్చు . పాలకూరలో విటమిన్లు ం, అ, మరియు ఐ, అలాగే ఇనుము మరియు కాల్షియం వంటి ఖనిజాలు అధిక స్థాయిలో ఉంటాయి. పాలకూరలో తక్కువ క్యాలరీలు పాలకూర బరువు తగ్గడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. దాని తక్కువ క్యాలరీ కంటెంట్ మనకు ఎంతగానో దోహదం చేస్తుంది. ఒక కప్పు ముడి పాలకూరలో సుమారు 7 క్యాలరీలు మాత్రవే ఉంటాయి అంటే ఇది ఎంత తక్కువ క్యాలరీలను కలిగి ఉంటుందో మన బరువు తగ్గటానికి ఎంత దోహదం చేస్తుందో మనం అర్థం చేసుకోవచ్చు. తక్కువ క్యాలరీలతో ఉన్నప్పటికీ, ఇది మొత్తం ఆరోగ్యాన్ని మద్దతు ఇస్తున్న ముఖ్యమైన పోషకాలతో నిండి ఉంటుంది. “ పాలకూరతో బరువు నియంత్రణ పాలకూరలో మన శరీరానికి అవసరం అయ్యే ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు చాలా బాగా సహాయపడుతుంది. ఫైబర్ మనకు ఆహారం తిన్న తృప్తి భావాన్ని కలిగిస్తుంది. ఇది మనం ఎక్కువ తినకుండా నివారిస్తుంది. కడుపు నిండిన భావన కలిగిస్తుంది. బరువు నిర్వహణకు తోడ్పడుతుంది. కనుక పాలకూర మన బరువు నియంత్రణకు మనకు తెలీకుండానే దోహదం చేస్తుంది.ఎ 5 పాలకూరతో ఈ ప్రయోజనాలు పాలకూరలోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను ఎదుర్కోవడంలో సహాయపడతాయి. ఇవి మన శరీర కణజాల నష్టం నుండి రక్షిస్తాయి. పాలకూర మన శరీర వాపును తగ్గించవచ్చు, ఆరోగ్యకరమైన మెటాబాలిజాన్ని ఇస్తుంది. మన శరీర వ్యాధి నిరోధక శక్తిని మెరుగు పరుస్తుంది. పాలకూరతో బరువుకు చెక్.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా నిర్లక్ష్యం చెయ్యొద్దు.. క్షయ కావచ్చు!” పాలకూరను వివిధ వంటకాలలో సులభంగా చేర్చవచ్చు. పాలకూరతో రుచికరమైన కూరలు మాత్రమే కాదు సలాడ్లు, స్మూతీలు, సూప్‌లు లేదా పిజ్జా టాపింగ్‌గా కూడా ఉపయోగించవచ్చు. మీ ఆహారంలో పాలకూరను చేర్చడం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. బరువును కూడా ఈజీగా తగ్గించవచ్చు.

# రోజూ రాగి జావ తాగుతున్నారా - అయితే, ఇవీ తెలుసుకోవాల్సిందే..!!

రాగిజావ. ప్రాచుర్యం పొందిన పోషక పదార్థం. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఆహారం. శరీరానికి కావాల్సిన పోషకాలను అందించటం లో సహకరిస్తుంది. ఇందులో ఉండే కార్బోహైడ్రేట్లు శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. ఉదయం వేళ ఖాళీ కడుపుతో తీసుకుంటే మరింత శక్తివంతగా పని చేస్తుంది. అదే విధంగా జీర్ణ వ్యవస్థ పని తీరును మెరుగు పరుస్తుంది. కడుపులో సహజంగా వచ్చే సమస్యలను నియంత్రిస్తుంది. ఇందులో ఉండే ఫైబర్ కారణంగా కడుపు నిండుగా ఉండటంతో పాటుగా బరువు తగ్గించటంలోనూ సహాయ కారిగా నిలుస్తుంది. అయితే, ఈ రాగి జావ ఎంత మంచిదో... అతిగా తీసుకుంటే సమస్యలు ఉన్నాయని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. రాగిజావ సహజ సిద్ధంగా శరీరానికి మేలు చేస్తుంది. ఇందులో ఉండే కాల్షియం.. పోషకాలు ఎంత గానో ఉపకరిస్తాయి. చర్మానికి కావాల్సిన తేమను అందించి..ఆరోగ్యంగా ఉంచేందుకు సహకరి స్తుంది. మధుమేహ వ్యాధి గ్రస్తులకు ఈ జావ మేలు చేస్తుంది. ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ మోతాదు తక్కువగా ఉంటుంది. దీని కారణంగా చెక్కెర స్థాయి నియంత్రణలో ఉంచుతూ.. శరీరానికి శక్తిని అందిస్తుంది. ఉదయం వేళలో తీసుకోవటం ద్వారా శరీరానికి తక్షణ శక్తిని ఇస్తూనే.. ఎముకలకు బలాన్నిస్తుంది. ఇందులో ఉండే ప్రొటీన్ కణాల పునరుద్ధరణకు సహకరిస్తుంది. ఇక, ఇదే సమయంలో రాగిజావ కు ప్రతీ రోజు ఒక సమయం కేటాయించి.. ఆ టైమ్ లో తీసుకోవటం ద్వారా ఆరోగ్య పరంగా ప్రయోజనం ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. ఖనీలివతీవట ఃఎ 5 రాగిజావ వినియోగంలోనూ కొన్ని సూచనలు చేస్తున్నారు. రాగి జావ ఉదయం వేళ తీసుకుంటే మంచి లాభాలు ఉంటాయి. రాత్రి సమయంలో కొందరికి ఇబ్బందులకు కారణం అవుతుందని చెబుతున్నారు. అదే విధంగా మూత్రాయశయ సమస్యలు... కిడ్నీల్లో రాళ్లు ఉన్న వారు రాగిజావ తీసుకోకపోవటం మంచిదని సూచిస్తున్నారు. బరువు పెరగాలనుకొనే వారికి రాగిజావ వలన ప్రయోజనం ఉండదు. అదే విధంగా మోతాదు మేరకు వినియోగిస్తే సమస్యల ఉండవని.. అంతకు మించి తీసుకుంటే కడుపులో ఉబ్బరం తో పాటుగా డయేరియాకు అవకాశం ఉంటుందని అలర్ట్ చేస్తున్నారు.

# రోజూ నడకతో ఎన్నో లాభాలు- ఈ జాగ్రత్తలు మాత్రం తప్పనిసరి..!!

నడక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. నిత్యం నడక అలవాటుగా మార్చుకుంటే శరీరంలోని ఎన్నో భాగాలకు ప్రయోజనం కలుగుతుంది. శరీరంతో పాటుగా మనసును ఉల్లాసంగా ఉంచే అతి తేలికైన వ్యాయామం నడక. వయసుతో నడకకు ఎలాంటి సంబంధం లేదు. మధుమేహం.. రక్తపోటు.. మానసిక ఆందోళన వంటి ఎన్నో సమస్యలకు నడక మేలు చేస్తుంది. వైద్యులు సైతం రోజు నడక పైన పలు సూచనలు చేస్తున్నారు. అదే సమయంలో జాగ్రత్తల పైన అవగాహన అవసరం. ఎంత సేపు నడవాలి.. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనేది సూచిస్తున్నారు. నిత్యం నడక అలవాటుగా మార్చుకోవటం ఆరోగ్యానికి మేలు చేసే నిర్ణయం. రోజు ఉదయం, సాయంత్రం సమయంలో చాలా మంది వాకింగ్ చేస్తూ ఉంటారు. అయితే.. తొలుత చిన్నగా.. తక్కువ సమయం నడక ప్రారంభించి.. క్రమేణా పెంచటం ఉత్తమైన మార్గం. వైద్యులు సమయం ఎంపికలో వారి శరీర సమస్యలకు అనుగుణంగా సూచనలు అందిస్తున్నారు. నడక ద్వారా ప్రతీ ఒక్కరిలోనూ ఎన్నో ప్రయోజనాలు



ఉన్నాయి. ప్రధానంగా నడక సమయంలో శరీరంలో ఫీల్ గుడ్ ఎండార్ఫిన్లు విడుదల ద్వారా మనసు ఉల్లాసంగా ఉంటుందని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. దీంతో పాటుగా రోగ నిరోధకశక్తి పెరుగుతుందని వెల్లడించాయి. వాకింగ్ చేయడం వల్ల ఎముకలు గట్టి పడటం.. కండర శక్తి పెరుగటం వంటి ప్రయోజనగాలు ఉన్నాయి. ఇక.. నడక ద్వారా గుండె కు రక్త ప్రసరణ మెరుగు అవుతుంది. తద్వారా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. నడక సమయంలో శరీరానికి పట్టే చెమట కారణంగా శరీరంలోని వ్యర్థాలు సులువుగా బయటకు వెళ్లిపోతాయి. సరైన నడక విధానంతో మధుమేహం.. బీపీ వంటి దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణ సాధ్యపడుతుంది. ఇదే సమయంలో.. వాకింగ్ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఉన్నాయి. మూడు కిలో మీటర్ల నడక వరకు ప్రత్యేకంగా ఎలాంటి జాగ్రత్తలు అవసరం లేదు. అంతకు మించి నడిస్తే దానికి మోడరేట్ వాక్ గా పిలుస్తారు. దీని ప్రారంభానికి ముందు శరీరానికి కొంత వ్యాయామం అవసరమని సూచిస్తున్నారు. అదే విధంగా జాగింగ్ చేసే వా? సైతం ముందుగా వ్యాయామం చేయటం తప్పని సరి చేసుకోవాలి. ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుల సూచనల మేరకే నడక సమయం.. దూరం ఖరారు చేసుకోవటం మంచింది. 45 ఏళ్ల వయసు పైబడిన వారు మాత్రం వైద్యులతో సంప్రదించిన తరువాతనే నడక ప్రారంభించటం అవసరం. నడుస్తున్న సమయంలో నీరసం.. అలసట, కళ్లు తిరగటం లాంటి లక్షణాలు కనబడితే వెంటనే ఆపేసి వైద్యుడిని సంప్రదించాలి. ఇలా.. నడక ఎంత మంచిదో.. జాగ్రత్తలు అంతే అవసరం.

# బాగా దగ్గుతున్నారా? నిర్లక్ష్యం చెయ్యొద్దు.. క్షయ కావచ్చు!



చాలామంది దగ్గు వస్తే దగ్గు సిరప్ లు తాగి తగ్గటం లేదని, సిరప్ లు మార్చి మార్చి తాగుతూ అవస్థలు పడుతూ ఉంటారు. కానీ సరిగ్గా డయాగ్నసిస్ చేయించుకోరు. అయితే మూడు వారాల కంటే దగ్గు కొనసాగుతూ ఉంటె కచ్చితంగా ఆరోగ్య నిపుణుల వద్దకు వెళ్లి అన్ని రకాల పరీక్షలు చేయించుకోవాలి. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్న క్షయ ఎందుకంటె అది క్షయ కావచ్చు. ఒకవేళ అది క్షయ అయితే అది తన ఆరోగ్యంతో పాటు పక్క వాళ్ళ ఆరోగ్యాన్ని కూడా పాడు చేస్తుంది. చాలా మందికి క్షయ విషయంలో అవగాహన లేమి కారణంగా వారు దానిని ప్రాథమిక దశలో గుర్తించటం లేదు. ఫలితంగా ఇది అనేకమందికి వ్యాప్తి చెంది చాలా మంది ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతుంది. ం“ క్షయ వ్యాధి తీవ్రమైన అంటువ్యాధి క్షయవ్యాధి (ః) మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియం వల్ల కలిగే తీవ్రమైన అంటువ్యాధి క్షయ. ఇది ప్రధానంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. మన శరీరంలో కండరాలు క్షీణించేలా చేస్తుంది. అంతేకాదు ఇది శరీరంలోని ఇతర భాగాలను కూడా ప్రభావితం చేయవచ్చు. క్షయవ్యాధి సోకిన వ్యక్తి దగ్గినా, తుమ్మినా గాలిలోని బిందువుల ద్వారా వ్యాపిస్తుంది. క్షయ లక్షణాలు మరియు నివారణను అర్థం చేసుకోవడం దాని వ్యాప్తిని నియంత్రించడానికి చాలా ముఖ్యం.ఇంకా ఎన్నో ప్రయోజనాలు’ క్షయవ్యాధి లక్షణాలు క్షయవ్యాధి యొక్క సాధారణ లక్షణాలలో మూడు వారాల కంటే ఎక్కువ కాలం కొనసాగే నిరంతర దగ్గు, ఛాతి నొప్పి మరియు రక్తం ఉమ్మడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతేకాదు ఇందులో అలసట, బరువు తగ్గడం, జ్వరం మరియు రాత్రిపూట చెమటలు పట్టటం వంటి లక్షణాలు కూడా స్వల్పంగా కనిపిస్తాయి. కనుక ఎవరైతే క్షయ వ్యాధితో బాధ పడతారో వారు తక్షణం వైద్యం ప్రారంభించాలి, కోర్సు ప్రారంభించి వైద్య చికిత్స తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. క్షయ నిర్ధారణ మరియు చికిత్స ’ క్షయవ్యాధిని నిర్ధారించడానికి చర్మ పరీక్షలు, రక్త పరీక్షలు మరియు ఛాతీ ఎక్స్-రే వంటి ఇమేజింగ్ అధ్యయనాలు చేస్తారు. బ్యాక్టీరియా ఉంది లేనిదీ తెలుసుకోవటానికి కఫ నమూనాలను కూడా పరీక్షిస్తారు. చికిత్సలో ఆరు నుండి తొమ్మిది నెలల పాటు సాధారణంగా కొనసాగే యాంటీ బయాటిక్స్ యొక్క దీర్ఘకాలిక కోర్సు ఇస్తారు. ఔషధ నిరోధకతను నివారించడానికి చికిత్స పద్ధతిని పాటించడం చాలా ముఖ్యంగా చెప్తారు.కాబట్టి క్షయ విషయంలో జాగ్రత్త.

# డయాబెటిస్ ఉన్నవారు అరటిపండు తినొచ్చా?

అరటిపండు పోషకాలు పుష్కలంగా ఉండే పండు. అటువంటి అరటిపండు మధుమేహం ఉన్నవారికి మంచిదా కాదా అనే సందేహాలు చాలా మందిలో ఉన్నాయి. భారతదేశంలో డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు పండ్లు తినే విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. అరటిపండును ఇతర పండ్లతో పోల్చి చూస్తే డయాబెటిస్ ఉన్నవారికి మంచిది కాదనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. ఇప్పుడు అసలు వాస్తవం ఏంటి? అనే దాని గురించి మనం తెలుసుకుందాం. అరటిపండులో ఫుల్ పోషకాలు అరటిపండులో చాలా పోషకాలు ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి చాలా దోహదం చేస్తాయి, అరటిపండులో పిండి పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిని పెంచే అవకాశం ఉంది. అయితే, ఇతర పండ్లైన ఆపిల్, నారింజ, బేరి పండ్లలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల చక్కెర స్థాయి నెమ్మదిగా పెరుగుతుంది. కాబట్టి డయాబెటిస్ ఉన్నవారు వీటిని తీసుకోవడం మంచిది. అరటిపండులో గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువ కానీ అరటిపండు తినడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. కానీ ఇది ఎక్కువసేపు ఉండదు. అదే ఆపిల్ లేదా నారింజ వంటి పండ్లను తింటే నెమ్మదిగా జీర్ణమై ఎక్కువసేపు శక్తిని ఇస్తాయి. ఇది కూడా ఒక ముఖ్యమైన అంశం. గ్లైసెమిక్ ఇండెక్స్ అనేది ఆహారంలోని చక్కెర శాతం రక్తంలో ఎంత త్వరగా కలుస్తుందో తెలిపే సూచిక. అరటిపండు యొక్క గ్లైసెమిక్ ఇండెక్స్ 51 నుండి 55 వరకు ఉంటుంది. ఇంకా ఎన్నో ప్రయోజనాలు” అరటిపండులో తక్కువ ఫైబర్ ఇది మధ్యస్థాయి గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగిన ఆహారం. ఆపిల్, నారింజ వంటి పండ్ల గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. కాబట్టి ఇవి డయాబెటిస్ ఉన్నవారికి సురక్షితమైనవి.కానీ అరటిపండు కాస్త వీటితో పోలిస్తే కాస్త ఎక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ ఎక్కువ. ఇక ఫైబర్ కంటెంట్ విషయంలో కూడా అరటిపండ్లు ఆపిల్, నారింజ వంటి పండ్ల కంటే తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ కలిగి ఉంటుంది. అరటిపండు తినొచ్చు కానీ మితంగా ’ డయాబెటిస్ ఉన్నవారు ఫైబర్ అధికంగా ఉండే పండ్లను ఎంచుకోవడం ఉత్తమం. పోషకాల రీత్యా చూసినప్పుడు అరటి పండులో చాలా పోషకాలు ఉంటాయి. అందుకే డయాబెటిస్ ఉన్నవారు అరటిపండును మితంగా తీసుకోవచ్చు. ఒకేసారి ఎక్కువ తినకుండా చిన్న ముక్కలుగా తీసుకోవడం మంచిది. ఆపిల్, నారింజ, వంటి పండ్లను రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకోవచ్చు. మధుమేహ బాధితులు... పండ్ల విషయంలో జాగ్రత్త ఇవి రక్తంలో చక్కెరస్థాయిని నియంత్రించడంలో చాలా బాగా సహాయపడతాయి.మధుమేహం ఉన్నవారు పండ్లను ఎంచుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. అరటిపండును మితంగా తీసుకుంటూ, ఇతర ఫైబర్ అధికంగా ఉండే పండ్లను ఎంచుకోవడం ఆరోగ్యానికి మంచిది.




# విజయ్‌సేతుపతి, పూరి సినిమా

## టీమ్‌లో చేరిన సంయుక్త




విజయ్ సేతుపతి హీరోగా దర్శకుడు పూరి జగన్నాథ్  ఓ సినిమా రూపొందిస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో నటి సంయుక్త జాయిన్ అయినట్లు తెలుపుతూ టీమ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. ఆమె నడకలో హుందాతనం.. కళ్లల్లో ఆగ్రహం.. అంటూ సంయుక్తకు స్వాగతం పలుకుతూ ఆమెతో దిగిన ఫొటోను పంచుకున్నారు. ఇందులో ఆమె పాత్ర కీలకంగా ఉండనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ఈ సినిమాలో సీనియర్ నటి టబు భాగమైన విషయం తెలిసిందే. ఇక ఈ చిత్రానికి 'బెగ్గర్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు మొన్నటివరకూ వార్తలు వచ్చాయి. తాజాగా 'భిక్షాందేహి' అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.దర్శకుడిగా విజయాన్ని అందుకునేందుకు గత కొంతకాలంగా ఎదురుచూస్తున్నారు పూరి జగన్నాథ్. ఆయన గత చిత్రాలు 'లైగర్', 'డబుల్ ఇస్మార్ట్' బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయాయి. దీంతో హిట్ అందుకోవడమే లక్ష్యంగా విజయ్ సేతుపతితో కొత్త ప్రాజెక్ట్ ప్రకటించారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన




పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇక సంయుక్త వరుస ప్రాజెక్ట్‌లతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. బాలకృష్ణ హీరోగా బోయపాటి శీను దర్శకత్వంలో రానున్న 'అఖండ 2'లోనూ ఆమె భాగమయ్యారు. ఇటీవలే చిత్రబృందం ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించింది. ఇందులోనూ ఆమెది నటనకు ప్రాధాన్యమున్న పాత్రని తెలుస్తోంది.



# ఢీ సీక్వెల్‌కు నేను రేడీ అంటున్న మంచు విష్ణు

తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు మంచు విష్ణు.  జూన్ 27న ఈ సినిమా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో విష్ణు తన హిట్ సినిమా 'ఢీ' సీక్వెల్ గురించి మాట్లాడారు.  'ఢీ' సినిమా సీక్వెల్ గురించి మాట్లాడుతూ.. 'ఆ సినిమా దర్శకుడు, నేను కలిసి సీక్వెల్ కోసం ప్రయత్నిస్తున్నాం. నేను ఆ చిత్రాన్ని ఎంతో ప్రేమతో చేశాను. ఏదో ఒకరోజు దర్శకుడు దాని సీక్వెల్ స్క్రిప్ట్‌తో నన్ను కలవాలని కోరుకుంటున్నాను. అదంతా రచయిత చేతుల్లోనే ఉంటుంది. స్క్రిప్ట్ సిద్ధమైన మరుసటి రోజే దాని షూటింగ్‌ను ప్రారంభిస్తాను' అని మంచు విష్ణు తెలిపారు.శ్రీను వైట్ల దర్శకత్వంలో విష్ణు, జెనీలియా జంటగా నటించిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'ఢీ'. శ్రీహరి, జయప్రకాశ్‌రెడ్డి, బ్రహ్మానందం కీలక పాత్రలు పోషించారు. 2007లో వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, మంచు విష్ణు కెరీర్‌లో బెస్ట్ ఫిల్మ్‌లలో ఒకటిగా నిలిచింది. అలాగే తన మనసులో ఉన్న మరో కథను కూడా బయటపెట్టారు. ప్రస్తుతం తాను 'కన్నప్ప'  ప్రచారంలో బిజీగా ఉన్నట్లు చెప్పిన విష్ణు.. వేరే సినిమాలు ప్లాన్ చేయడం లేదని వెల్లడించారు. అయితే, 1947 నేపథ్యంలో సాగే పీరియాడిక్ సినిమా చేయాలని తనకు ఎప్పటినుంచో ఆలోచన ఉందన్నారు. ఆ ఆలోచనను నిజం చేయడం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. గతేడాది విడుదలై హిట్‌ను సొంతం చేసుకున్న ఫహద్ ఫాజిల్ 'ఆవేశం' సినిమా తెలుగు రీమేక్ చేయాలని అనుకున్నట్లు మంచు విష్ణు చెప్పారు. అయితే, అప్పటికే ఆ సినిమా రైట్స్ మరొకరు సొంతం చేసుకున్నారని అన్నారు.





# రెట్రో సీరిస్ వర్షన్ విడుదలకు యోచన

తమిళ సూపర్ స్టార్ సూర్య నటించిన సూపర్ హిట్ చిత్రం రెట్రో. కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ యాక్షన్ డ్రామాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా, శ్రియ ప్రత్యేక గీతంలో కనిపించారు. 65 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ సినిమాను సూర్య, జ్యోతిక నిర్మించారు. మే 1న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం తెలుగులో మిశ్రమ స్పందనలను అందుకోగా.. తమిళంలో మాత్రం సూపర్‌హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఈ చిత్రం ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాన్ని పంచుకున్నాడు దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు.నాలుగు నెలల్లో 'రెట్రో' సిరీస్ వెర్షన్ విడుదల చేయాలని తాను ఆలోచిస్తున్నట్లు సుబ్బరాజు ప్రకటించారు.




ఈ ఎక్స్‌టెండెడ్ వెర్షన్‌లో కేవలం తొలగించిన సన్నివేశాలు మాత్రమే కాకుండా, అనేక భావోద్వేగపూరిత సన్నివేశాలు మరింత వివరంగా ఉండేలా ప్లాన్ వేస్తున్నానని ఆయన తెలిపారు. అయితే, ఈ విషయంలో నెట్‌ఫ్లిక్స్ సుముఖంగా లేదని, అందుకే వారితో చర్చలు జరుపుతున్నానని సుబ్బరాజు పేర్కొన్నారు. 'రెట్రో'ను కొన్ని ఎపిసోడ్‌లుగా తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నానని, ఒక్కో ఎపిసోడ్ సుమారు 40 నిమిషాలు ఉండేలా చూస్తున్నానని చెప్పారు. హాస్యం, ప్రేమ, యాక్షన్ వంటి అంశాలను ఒక్కో ఎపిసోడ్‌లో హైలైట్ చేయాలనేది తన ఆలోచన అని సుబ్బరాజు వెల్లడించారు.




# కుబేరతో అలరించనున్న ధనుష్..రష్మిక




ఎన్నో వైవిధ్యమైన పాత్రలు చేస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నారు నటుడు ధనుష్. సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చి హాలీవుడ్ హీరోల ప్రశంసలు అందుకుంటున్నారు. ఆయన ప్రధానపాత్రలో నటించిన 'కుబేర' జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ధనుష్ మ్యాష్‌అప్ వీడియోను ప్రదర్శించారు. అది చూసిన అభిమానులు గూస్‌బంప్స్ వచ్చేలా ఉందంటూ అభిప్రాయపడుతున్నారు. తాను హాలీవుడ్ సినిమాలో నటిస్తానని చెబితే ప్రజలు నవ్వేవారని ధనుష్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఇకపోతే ఇదే సినిమాలో రష్మిక నటించారు. నేషనల్ క్రష్‌గా గుర్తింపు తెచ్చుకొని వరుస సినిమాలతో అలరిస్తున్నారు రష్మిక. 'కుబేర'తో జూన్ 20 నుంచి సందడి చేయడానికి సిద్ధమయ్యారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఆమె మ్యాష్‌అప్ వీడియో ప్రస్తుతం అందరినీ ఆకట్టు కుంటోంది. ఇందులో ఆమెపై ఇండస్ట్రీలో అగ్ర హీరోలు ప్రశంసలు కురిపించడం చూపించారు.. అలాగే తాను కెరీర్ ప్రారంభంలో ఓ ఆడిషన్ ఇస్తే రిజెక్ట్ చేశారంటూ రష్మిక ఓ ఇంటర్వ్యూలో పంచుకున్న వీడియోను ప్లే చేశారు.



EDITOR , PUBLISHER, & OWNER : K.SRINIVASULU, PRINTED UTTEJITHA PRINTERS, 46 801/U2, BUDHAWARAPETA, KURNOOL- 518 002. A.P.
PUBLISHED FROM H.NO. 91/4-31-3-1B BALAJI NAGAR, KURNOOL.  E-MAIL : VOICEKANDANAVOLU@GMAIL.COM,  518006, A.P.  REG : APTEL/RNI/2019/77460